ప్రైవేటు భూమిలో శిల్పారామంలోకి వెళ్లే దారి

ఏదీ దారి..!



ప్రైవేటు భూమిలో రాకపోకలు.. వీధిదీపాలు లేక కాలనీ చీకటిమయం

- అర్ధాంతరంగా ఆగిపోయిన సీసీ రోడ్ల నిర్మాణం
- సమస్యల నడుమ పుట్టపర్తి శిల్పారామం

పుట్టపర్తి రూరల్, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): శిల్పారామం..! పేరు వినగానే ఎంతో ఆహ్లాదంగా, అద్భుతంగా, కళాత్మకంగా ఉండే ప్రాంతం అని అనుకుంటాం. ఆధ్యాత్మిక కేంద్రం పుట్టపర్తిలో ఆ పేరిట ఉన్న ఓ కాలనీని చూస్తే అభిప్రాయం మారుతుంది. కనీస సౌకర్యాలు లేక అక్కడి జనం కొన్నేళ్ల నుంచి ఇబ్బంది పడుతున్నారు. పుట్టపర్తి జిల్లాకేంద్రంగా మారినా.. శిల్పారామం ప్రజల సమస్యలు మాత్రం పరిష్కారం కాలేదు. ఈ కాలనీలోకి వెళ్లేందుకు సరైన దారి లేదంటే విస్మయం కలుగుతుంది.

ఆటో కూడా రాదు..

మా ఇంటి పట్టా నంబరు 9. మాఇంటికి రోడ్డేలేదు. ఎట్లా బయటకు వెళ్లేది? రోడ్డు నుంచి ఇంట్లోకి వెళ్లాలంటే నాలుగు అడుగుల గుంతలో దిగాలి. ఏదైనా రోగమొస్తే కాలనీలోకి ఆటోకూడా రాదు. ఆస్పత్రికి వెళ్లడానికి గర్భవతులు, బాలింతలు పడే బాధలు అన్నీ ఇన్ని కావు.

- అరుణమ్మ

ఓ ప్రైవేటు భూమి యజమాని పెద్ద మనసుతో వదిలిన దారిలో కాలనీవాసులు రాకపోకలను సాగిస్తున్నారు. ప్రధాన రహదారి నుంచి కాలనీలోకి వెళ్లాలంటే ఇదొక్కటే మార్గం. పొరపాటున ఆ భూమి యజమాని అభ్యంతరం తెలిపితే ఇంక అంతే..!

మౌలిక వసతులు లేక..

శిల్పారామం కాలనీ పేదలకు పదేళ్ల కిందట ఇంటి పట్టాలు ఇచ్చారు. కానీ మౌలిక సదుపాయాలను కల్పించలేదు. అంతర్గత రహదారులు, వీధి దీపాలు లేవు. ఎవరికైనా ఆరోగ్యపరమైన ఇబ్బంది కలిగితే అత్యవసరానికి అంబులెన్స్ కూడా అక్కడికి వెళ్లలేదు. సిమెంట్ రోడ్లను వైసీపీ హయాంలో సగం వేసి వదిలేశారు. ఇవి ఎప్పటికి పూర్తవుతాయో తెలియని పరిస్థితి. కాలినడకన వెళ్లేందుకూ ఇక్కడి జనం ఇబ్బంది పడుతున్నారు. ఇళ్ల మధ్య సందుగొందుల్లో వెళ్లాల్సిందే. చీకటి పడితే బయటకు రాలేరు. వీధి దీపాలు లేకపోవడంతో విషపురుగులు, భద్రత భయం వెంటాడుతోంది. అధికారులు స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

నాలుగేళ్లుగా సగంలోనే..



కాలనీలో సిమెంట్ రోడ్డు నిర్మాణం సగంలో నిలిపేసి నాలుగేళ్లైంది. రాత్రిపూట ద్విచక్రవాహనంలో కాలనీకి కొత్తగా వచ్చినవారు సగంలో రోడ్డు నిలిచిపోయిన విషయం తెలియక కింద పడి గాయపడటం సర్వసాధారణంగా మారింది. ఈరోడ్డు ఎప్పుడు వేస్తారో ఏమో దేవుడికే తెలియాలి.

-నాగరత్నమ్మ

ఎన్నిసార్లు చెప్పినా..



కాలనీలో పడమర వైపు నుంచి ఒక సిమెంట్ రోడ్డు, ఉత్తరంవైపునుంచి ఒక సిమెంట్ రోడ్డు నిర్మాణం చేపట్టి మధ్యలో ఆపేశారు. ఆ రెండింటిని కలపమని ఎన్నిసార్లు అధికారులు, నాయకులను వేడుకున్నా పట్టించుకోవడం లేదు. రెండురోజులకొకసారి ఇక్కడ సైకిళ్లు, మోటారుసైకిళ్లపై వచ్చేవారు కింద పడి గాయపడుతున్నారు.

-అశ్వత్థనారాయణ

పదేళ్లు దాటింది..



నా ఇంటి పట్టా నెంబరు 6. మాకు పట్టాలిచ్చి పదేళ్లు దాటుతున్నా ఇప్పటికి కనీసం రోడ్డు వేయలేదు. మాఇంటి వెనుకుండే ఇంటి సందులో నుంచి రోడ్డు పైకి వెళ్లాల్సి వస్తోంది. ఎప్పటికి రోడ్డువేస్తారో ఏమో తెలియని పరిస్థితి. నాయకులు రావడం, చూడటంతోనే కాలం గడిచిపోతోంది. రోడ్డుమాత్రం పూర్తి కారాలేదు.

-రత్నమ్మ



సగంలో ఆగిపోయిన సీసీ రోడ్డు

పాముల భయం..

రాత్రిపూట వీధి దీపాలు వెలగవు. కాలనీ అంతా గుట్ట ప్రాంతంలో ఉండటంతో చిమ్మచీకటిగా ఉంటోంది. దీంతో రాత్రిపూట విషపురుగుల సంచారం ఎక్కువగా ఉంటోంది. బయటకు రావాలంటే భయపడే పరిస్థితి. అధికారులు స్పందించి కాలనీలో వీధి దీపాలు ఏర్పాటు చేయాలి.

- కళ్యాణ్

డీపీఆర్‌లు పంపాం..

శిల్పారామం కాలనీలోని సమస్యలతో పాటు పుట్టపర్తి మునిసిపాలిటీ సమగ్రాభివృద్ధికి ప్రభుత్వానికి డీపీఆర్‌లు పంపాం. నిధులు మంజూరు కాగానే శిల్పారామం కాలనీలో సీసీరోడ్లు వీధిదీపాలను ఏర్పాటు చేయిస్తాము. కాలనీవాసులు ఆందోళన చెందాల్సిన పని లేదు.

-క్రాంతికుమార్, మునిసిపల్ కమిషనర్

సమస్యలు సానుభూతితో పరిష్కరించండి

- కలెక్టర్ శ్యాంప్రసాద్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్, ఎస్పీ

పుట్టపర్తి టౌన్, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): వివిధ సమస్యలపై ప్రజలు ఇచ్చిన వినతులను సానుభూతితో పరిష్కరించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో మంగళవారం ఆయన ప్రజా వినతులు, బాణసంచా సురక్షిత వినియోగం, రహదారుల సమస్యలు, ఈ క్రాప్ నమోదు, భూముల రీసర్వే, కోర్టు కేసులు, వాల్టా చట్టం అమలు తదితర అంశాలపై జిల్లా ఎస్పీ సతీష్ కుమార్‌తో కలిసి ఆర్డీవోలు, తహసీల్దార్లు, ల్యాండ్ సర్వే అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు వెబ్‌ల్యాండ్ లోపాలను సరిచేయాలన్నారు. భూముల రీసర్వే వేగవంతం చేసి సమగ్ర నివేదిక రూపొందించాలన్నారు. కోర్టు వివాదాలపై న్యాయ నిపుణులతో చర్చించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎస్పీ మాట్లాడుతూ అనుమతులు లేకుండా బాణసంచా విక్రయించినా, నిల్వ చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ప్రజల సహకారంతో పారిశుధ్యం

ప్రజల సహకారంతో గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ శ్యాంప్రసాద్ ఆదేశించారు. ప్రత్యేక శుభ్రత కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆయన పుట్టపర్తి మండలం వెంకటగారిపల్లి గ్రామంలో పర్యటించారు. వీధుల్లో తిరిగి పారిశుధ్యం, చెత్త సేకరణ, ప్లాస్టిక్ నిషేధం, పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించారు. అక్టోబరు 13 నుంచి 20 వరకు జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీలో పారిశుధ్యం, చెత్త సేకరణ, ప్లాస్టిక్ నిషేధం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం గ్రామంలోని నీటి ట్యాంకులు, డ్రైనేజీ వ్యవస్థలను పరిశీలించి పలు సూచనలు చేశారు. జిల్లా పంచాయతీ అధికారి సమతతో పాటు పలువురు అధికారులు సిబ్బంది ఆయన వెంట ఉన్నారు.

పంటల బీమాలో అక్రమాలపై చర్యలు

- అప్పటి జేడీఏ చంద్రానాయక్, మరో ముగ్గురు అధికారులపై ఆర్టికల్ ఆఫ్ చార్జెస్ జారీ
- విచారణాధికారిగా ఏడీ విజయలక్ష్మి నియామకం
- నెల రోజుల్లో నివేదిక ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశం

6

ఎస్కేయూలో కొత్త కోర్సు



7

గుంతకల్లు మీదుగా ప్రత్యేక రైళ్లు



7

విద్యుత్ ఉద్యోగుల సమ్మెబాట!

- చర్చలు సఫలమైతే విధుల్లోకి..
- లేదంటే నేటి ఉదయం నుంచి సమ్మె

6

టీడీపీ జోలికొస్తే తొక్కేస్తాం

- తోపుదుర్తికి ఎమ్మెల్యే కందికుంట వార్నింగ్

6

మరింతగా ఉద్యమించాలి

- ఐద్వా జాతీయ కార్యదర్శి మరియం ధావలే
- రెండోరోజు కొనసాగిన రాష్ట్ర మహాసభలు



గూగుల్.. గేమ్ చేంజర్

- టీడీపీ జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్
- సువర్ణాక్షరాలతో లిఖించే సమయం: ఎంపీ అంబికా
- ఏఐ హబ్‌గా విశాఖ: ఎమ్మెల్యే శ్రావణిశ్రీ
- శుభ పరిణామం: కొల్లకుంట అంజినప్ప



మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్

అనంతపురం/అనంతపురం క్రైం, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): రాష్ట్రాభివృద్ధిలో గూగుల్ గేమ్ చేంజర్ అవుతుందని కూటమి ప్రజా ప్రతినిధులు, నేతలు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ 12 నెలల అవిశ్రాంత కృషి కారణంగా గూగుల్ క్లౌడ్ డేటా సెంటర్ విశాఖకు వచ్చిందని టీడీపీ జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్ పేర్కొన్నారు. ఆయన మంగళవారం అనంతపురంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఇతర నాయకులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. వెంకటశివుడు యాదవ్ మాట్లాడుతూ... ఏపీ ఇప్పుడు దేశంలో అత్యధిక పెట్టుబడులు ఆకర్షించే రాష్ట్రంగా నిలుస్తోందన్నారు. రూ.1.33 లక్షల కోట్ల పెట్టుబడులతో డేటా సెంటర్ తీసుకురావడం గర్వకారణం అన్నారు. 2 లక్షల మంది యువతకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్ ఎంతగానో కృషి చేశారన్నారు. చంద్రబాబు తెచ్చిన మైక్రోసాఫ్ట్ హైదరాబాద్‌లో టెక్నాలజీ ఎలా అభివృద్ధి చేసిందో... ఇప్పుడు గూగుల్ కూడా విశాఖ భవిష్యత్తుకు ఎంతగానో దోహదపడుతుందన్నారు. అంతర్జాతీయ స్థాయి సంస్థను తీసుకొచ్చినా వైసీపీ నాయకులు (మిగతా 7లో..)

లగాన్ దందా..!

తాడిపత్రిలో జోరుగా గ్రానైట్ అక్రమ రవాణా

- పర్మిట్ లేకుండా.. జీఎస్టీ కట్టకుండానే తరలింపు
- చక్రం తిప్పుతున్న లగాన్ గ్యాంగ్
- చోద్యం చూస్తున్న మైనింగ్, పన్నుల శాఖల అధికారులు
- రూ.కోట్లలో ఆదాయానికి గండి



గ్రానైట్ క్రషింగ్ చేస్తున్న దృశ్యం

అనంతపురం కలెక్టరేట్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో గ్రానైట్ అక్రమ వ్యాపారం జోరుగు సాగుతోంది. గనుల శాఖ పర్మిట్లు లేకుండా, పన్నుల శాఖకు జీఎస్టీ చెల్లించకుండా వ్యాపారులు జేబులు నింపుకుంటున్నారు. ఈ అక్రమాలకు తాడిపత్రి కేంద్రంగా నిలుస్తోంది. గ్రానైట్ గుండ్లను పాలిషింగ్ చేసి, విక్రయిస్తుంటారు. ఇందులో ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. ఇక్కడ దశాబ్దాలుగా లగాన్ అనే ఓ ప్రత్యేక గ్యాంగ్ చక్రం తిప్పుతోంది. గతంలో ఇక్కడ 450 ఫైచిలుకు పరిశ్రమలు ఉండేవి. వాటి సంఖ్య ఇప్పుడు తగ్గిపోయింది. అక్రమాలు మాత్రం ఆగడం లేదు. చర్యలు తీసుకోవాల్సిన గనుల శాఖ అధికారులు మామూళ్ల మత్తులో మునిగిపోయారన్న ఆరోపణలు ఉన్నాయి. జీఎస్టీ ఎగ్గొడుతున్నా పన్నుల శాఖ అధికారులు ఆమ్యామ్యాలతో సరిపెట్టుకుంటున్నారనే విమర్శలున్నాయి.

లగాన్ గ్యాంగ్ అక్రమాలు...

తాడిపత్రి పట్టణ పరిధిలో గతంలో అనేక గ్రానైట్ పాలిషింగ్ పరిశ్రమలుండేవి. దూర ప్రాంతాల నుంచి గ్రానైట్ గుండ్లను తీసుకొచ్చి, పాలిషింగ్ చేయించేవారు. నిర్వహణ భారంతో కొన్ని, నిబంధనలతో మరికొన్ని మూసివేశారు. ఇదివరకు 450 పాలిషింగ్ సెంటర్లు ఉండేవి. ప్రస్తుతం 60 నుంచి 70 మాత్రమే ఉన్నాయి. దశాబ్దాలుగా ఇక్కడ లగాన్ గ్యాంగ్ చక్రం తిప్పుతోంది. పర్మిట్లు తీసుకోకుండా, రాయల్టీ చెల్లించకుండా గ్రానైట్ గుండ్లను అక్రమంగా రవాణా చేయించడమే ఆ గ్యాంగ్ పని. ప్రకాశం జిల్లా కనిగిరి, అన్నమయ్య జిల్లా మదనపల్లి, కర్ణాటక రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలు, కదిరి ప్రాంతాల నుంచి గ్రానైట్ గుండ్లను తరలిస్తారు. స్థానికంగా క్రషింగ్ మిషన్లలో పాలిషింగ్ చేసి పంపిస్తారు. బ్లాక్, కలర్ గ్రానైట్‌లను ఎక్కువగా తరలిస్తుంటారు. గతంలో అక్రమాల కట్టడికి ప్రయత్నాలు జరిగినా ఫలించలేదు. లగాన్ టీం నిర్విరామంగా అక్రమాలకు పాల్పడుతూ... అధికారులకు ముడుపులు ముట్టజెబుతోంది. రోజూ ఇక్కడి నుంచి 25 నుంచి 30 వాహనాల్లో రవాణా చేస్తుంటారు. ఇక్కడ (మిగతా 6లో..)

పల్లె పాట్లు..!





గ్రామంలో వంక పారుతున్న దృశ్యం, బురదగా మారిన మట్టిరోడ్డు

- రోడ్డు సౌకర్యం లేక గ్రామస్థుల ఇబ్బందులు
- వానొస్తే ఊరు దాటలేని పరిస్థితి
- ఎన్ని వినతులు ఇచ్చినా పట్టించుకోని అధికారులు

అమడగూరు, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): మండలంలోని రెండు గ్రామాలకు సరైన రోడ్డు సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండలంలో మారుమూలన ఉన్న సానేవారిపల్లి నుంచి బాలప్పగారిపల్లి మీదుగా తలమర్లవాండ్లపల్లి వెళ్లే దారి అధ్వానంగా మారింది. గత కొన్నేళ్లగా ఈ దారి ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదు. దీంతో ఆయా గ్రామాల ప్రజలు పలుమార్లు తమ గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని ఉన్నాతాధికారులకు అర్జీలు ఇచ్చారు. ఇలా ఎన్నిసార్లు అర్జీలు ఇచ్చినా ఫలితం లేదని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్డు మీదుగా నిత్యం పాఠశాల, కళాశాల విద్యార్థులు ప్రయాణిస్తుంటారు. వర్షాలు ఎక్కువగా వస్తే దారి మధ్యలో ఉన్న వంకలు పొంగిపొర్లి ప్రయాణాన్ని అడ్డుకుంటు న్నాయి. వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్న సమయంలో ఎవరైనా అనారోగ్యానికి గురైతే ఆయా గ్రామాలకు 108 వాహనం వచ్చే పరిస్థితి కూడా ఉండదు. ఈ రహదారిలో మూడు గ్రామాలకు సంబంధించి దాదాపుగా 200 కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. వానా కాలంలో మిగతా రోడ్డు కూడా బురదగా మారి ప్రయాణానికి తీవ్ర ఇబ్బందికరంగా ఉంటున్నట్లు ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు స్పందించి రోడ్డు నిర్మాణం చేపట్టి ప్రజలకు సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు.

రోడ్డు ఏర్పాటు చేయండి



మా గ్రామానికి సరైన రోడ్డు లేక అనేక ఇబ్బందులు పడుతున్నాం. పలుమార్లు సంబంధిత అధికారులు వినతి పత్రాలు అందజేశాం. రోడ్డు సమస్య తీరిస్తే సౌకర్యాలతో అన్ని సేవలు పొందుతాం.

-మల్లికార్జునరెడ్డి, బాలప్పగారిపల్లి

ఉన్నతాధికారులకు నివేదిస్తాం

ఏ గ్రామంలోనైనా రహదారి లేదంటే అర్జీ రూపంలో అందిస్తే ఉన్నతాధికారులకు సమస్యను నివేదిస్తాం. తప్పనిసరిగా రహదారి నిర్మాణం ఏర్పాటు చేసేందుకు అనుమతులు వచ్చేలా చూస్తాం.

-మునెప్ప, ఎంపీడీ

వానొస్తే గ్రామం దాటలేం



వర్షాలు అధికంగా కురిసే సమయంలో వాగు, వంక పొర్లితే గ్రామం నుంచి బయటికి వెళ్లేందుకు వీలు కాదు. ఇలాంటి ఇబ్బందులు గత కొన్నేళ్లుగా ఎదుర్కొంటున్నాం. గ్రామంలో స్కూళ్లు, కాలేజీలకు వెళ్లే పిల్లలకు ఆరోజు సెలవే. సంబంధిత అధికారులు స్పందించి రహదారి ఏర్పాటు చేయాలి.

-అమర్‌నాథ్‌రెడ్డి, తలమర్లవాండ్లపల్లి



మహాసభల చర్చల్లో ప్రసంగిస్తున్న ఐద్వా జాతీయ కార్యదర్శి మరియం ధావలే

మరింతగా ఉద్యమించాలి

- ఐద్వా జాతీయ కార్యదర్శి మరియం ధావలే
- రెండో రోజు కొనసాగిన రాష్ట్ర మహాసభలు

అనంతపురం టౌన్, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): మహిళా హక్కుల సాధన కోసం మరింతగా ఉద్యమించాల్సిన అవసరముందని ఐద్వా జాతీయ ప్రధాన కార్యదర్శి మరియం ధావలే పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహిస్తున్న ఐద్వా రాష్ట్ర 16వ మహాసభలు రెండోరోజు మంగళవారం కొనసాగాయి. ఐద్వా రాష్ట్ర కార్యదర్శి రమాదేవి గత మూడేళ్ల నుంచి రాష్ట్రంలో ఐద్వా చేపట్టిన కార్యక్రమాలను మహాసభలో ప్రవేశపెట్టారు. మైక్రో ఫైనాన్స్ ఆగడాలపైన, మహిళలపై జరిగిన హింసపైన చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. అనంతరం జిల్లాల వారీగా హాజరైన ప్రతినిధులు చర్చల్లో పాల్గొన్నారు. వారి జిల్లాల్లో ఐద్వా చేపట్టిన కార్యక్రమాల గురించి వివరించారు.

చర్చల్లో పలు సంఘాల నాయకులు

రెండోరోజు చర్చల నేపథ్యంలో సీఐటీయూ, ఏపీ రైతుసంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, ఆవాజ్, కేవీపీఎస్ సంఘాల నాయకులు పాల్గొని సలహాలు, సూచనలు అందించారు. సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయా రమాదేవి మాట్లాడుతూ మహిళలు పనిచేసే ప్రాంతాల్లో సరైన భద్రత లేదని, కనీస వేతనాలు అమలు చేయడం లేదని పేర్కొన్నారు. ఈ అంశాలపై మహిళా సంఘంతోపాటు సీఐటీయూ కలిసి పనిచేస్తుందన్నారు. ఏపీ రైతుసంఘం రాష్ట్ర నాయకురాలు హేమలత మాట్లాడుతూ వ్యవసాయంలో ఎక్కువమంది మహిళలే ఉన్నారని, అందులోనూ ప్రధానంగా పాడిరంగంపై ఆధారపడినది మహిళలేనన్నారు. ఏపీ వ్యవసాయ కార్మికసంఘం నాయకురాలు రాణి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం అమలు సర్గిగ్గా లేకపోవడం వల్ల మహిళలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు నల్లప్ప మాట్లాడుతూ దళితులు, మహిళలపైనే దాడులు ఎక్కువగా జరుగుతున్నాయని, వీటికి వ్యతిరేకంగా ఐద్వాతో కలిసి పనిచేస్తామన్నారు. ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి చిస్తీ మాట్లాడుతూ ఐద్వా రాష్ట్ర మహాసభల్లో మహిళల సమస్యలపై చర్చించి, పరిష్కారానికి బాటలు వేయాలని ఆకాంక్షించారు.

'ఎక్కడమ్మా నీవు లేనిది' ఆవిష్కరణ



'ఎక్కడమ్మా నీవు లేనిది' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

ఐద్వా రాష్ట్ర మహాసభల నేపథ్యంలో మహిళా సమస్యలపై రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి కవులు పంపిన కవితలను 'ఎక్కడమ్మా నీవు లేనిది' పేరుతో కవితా సంపుటిగా ముద్రించారు. దీన్ని ఐద్వా జాతీయ అధ్యక్షురాలు శ్రీమతి టీచర్ ఆవిష్కరించారు. అంతకుముందు ప్రజానాట్యమండలి కళాకారులు చైతన్య గీతాలు ఆలపిస్తూ అలరించారు. ఈ సందర్భంగా కవితా సంపుటి రూపకర్త ఆచార్య రాచపాళెం చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ఆధునిక మహిళ చరిత్ర తిరగరాస్తుందని ఏళ్లనాటి కిందటే గురజాడ అప్పారావు చెప్పారని గుర్తు చేశారు. సమ సమాజ స్థాపన, సుస్థిరత సాధించేవరకూ ఐద్వా వంటి సంఘాలు ఉద్యమాలు చేయాల్సిన అవసరముందన్నారు. ఉద్యమాలకు రచయితలు, కవులు, కళాకారులు తమవంతు సహకారమందిస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఐద్వా జాతీయ కోశాధికారి పుణ్యవతి, రాష్ట్ర అధ్యక్షురాలు ప్రభావతి, కార్యదర్శి రమాదేవి, కోశాధికారి రమావతి, జిల్లా కార్యదర్శి చంద్రిక, కవి ఏలూరి యంగన్న, రచయితలు జూటూరు షరీఫ్, నర్సిరెడ్డి, వర్ధిని, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

కార్మిక సమస్యలపై పోరాటం


- సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయా రమాదేవి


మాట్లాడుతున్న సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయా రమాదేవి

అనంతపురం టౌన్, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): కార్మికుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు పోరాడుదామని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి దయా రమాదేవి పిలుపునిచ్చారు. నగర శివారులోని ఎంకేఎం ఫంక్షన్‌హాల్ వద్ద మంగళవారం నిర్వహించిన సీఐటీయూ జిల్లా సమావేశంలో ఆమె మాట్లాడారు. పాలక వర్గాలు మారుతున్నారే తప్ప.. విద్యుత్ కార్మికుల జీవితాల్లో మార్పు రాలేదన్నారు. కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ కార్మికులకు న్యాయం చేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించే వరకు పోరాటాలు కొనసాగించాలన్నారు. విద్యుత్ చార్జీలు పెరుగుతున్నా.. ఉద్యోగుల పెండింగ్ డీఏలు విడుదల చేయకపోవడం అన్యాయమన్నారు. వీటిపై విద్యుత్ పంపిణీ సంస్థలు, ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలను శాంతియుత వాతావరణంలో పరిష్కరించాలనీ, లేనిపక్షంలో సమ్మె చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. అందుకు యాజమాన్యం బాధ్యత వహించాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆర్‌వీ నాయుడు, కోశాధికారి నాగమణి, అంగన్‌వాడీ వర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు శకుంతల, నగర కార్యదర్శి ముత్తుజ, గోపాల్, వెంకటనారాయణ, రామాంజనేయులు పాల్గొన్నారు.

విద్యుత్ ఉద్యోగుల సమ్మెబాట!

- చర్చలు సఫలమైతే విధుల్లోకి..
- లేదంటే నేటి ఉదయం నుంచి సమ్మె


విద్యుత్‌శాఖ ప్రధాన కార్యాలయం

అనంతపురం రూరల్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ ఉద్యోగులు సమ్మెబాట పడుతున్నారు. రాష్ట్రస్థాయిలో ఇప్పటికే ప్రభుత్వంతో విద్యుత్తు జేఏసీ నాయకులు చర్చలు జరుపుతున్నారు. అవి పూర్తిస్థాయిలో సఫలం కావడంలేదని సంబంధిత వర్గాలు అంటున్నాయి. మంగళవారం రాత్రి మరో మారు చర్చలు జరపనున్నారు. సఫలమైతే యథాతథంగా ఉద్యోగులు విధులకు హాజరుకానున్నారు. లేదంటే బుధవారం ఉదయం 6 గంటల నుంచి సమ్మెలోకి వెళ్లనున్నట్లు జిల్లా జేఏసీ నాయకులు చెప్పుకొచ్చారు. వీరి సమ్మెకు పలు సంఘాలు మద్దతు ప్రకటించాయి. ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోరుతూ విద్యుత్ జేఏసీ ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళనలు చేపట్టనున్నారు. ఆ మేరకు సెప్టెంబరు 12న ఉమ్మడి జిల్లాల విద్యుత్ సూపరింటెండెంట్లకు సమ్మె నోటీసులు ఇచ్చారు. ఈక్రమంలోనే రోజువారీ ఆందోళనలు చేపట్టారు. మంగళవారం సాయంత్రం 6 గంటల నుంచే ఉద్యోగులు, సిబ్బంది సమ్మెలోకి వెళ్లాల్సి ఉంది. ప్రభుత్వంతో రాష్ట్ర జేఏసీ నాయకులు చర్చలు జరుపుతుండడం, వర్షాలు కురుస్తుండటంతో బుధవారం ఉదయం నుంచి చేపట్టాలని సిద్ధమయ్యారు. ఉమ్మడి జిల్లా విద్యుత్ శాఖ పరిధిలో ఇంజనీర్లు మినహా ఇస్తే అందరూ సమ్మెలోకి వెళ్లనున్నారు. దాదాపు 2వేల మంది ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికులు సమ్మె చేయనున్నారు. దీంతో సంబంధిత అధికారుల్లో ఆందోళనలు మొదలయ్యాయి. ఉద్యోగులు సమ్మెలోకి వెళితే విని యోగదారుల సేవలపై ప్రభావం పడనుంది.

పీఎల్ఐ పాలసీలతో..

గ్రాడ్యుయేట్లకు ధీమా..!

ఆరు ప్లాన్లతో ఆర్థిక ప్రయోజనాలు
తపాలా శాఖ పథకాల విస్తరణ

అనంతపురం ప్రెస్‌క్లబ్, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): తపాలా శాఖ అందించే బీమా పథకాలు అన్ని వర్గాల ప్రజలకు ధీమానిస్తున్నాయి. పీఎల్ఐ(పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్) పేరిట ప్రవేశపెట్టిన పలు రకాల పథకాలు ఎంతో మంది గ్రాడ్యుయేట్లకు ఆర్థిక ప్రయోజనాలను చేకూరుస్తున్నాయి. వీటిని మొదట్లో తపాలాశాఖ ఉద్యోగుల సంక్షేమ పథకాలుగా ప్రవేశపెట్టారు. తర్వాత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగులు, భద్రతా సిబ్బందికి వర్తింపజేశారు. కాలక్రమేణా ఈ పీఎల్ఐ పథకాన్ని వైద్యులు, ఇంజనీర్లు, న్యాయవాదులు, సీఏ వంటి ప్రొఫెషనల్స్‌తో పాటు బీఎస్ఈ, ఎన్ఎస్ఈల్లో నమోదైన కంపెనీల ఉద్యోగులకు వర్తింపజేశారు. ఇటీవల గ్రాడ్యుయేట్లకూ ఈ పీఎల్ఐ సౌకర్యాన్ని విస్తరించారు. దీంతో ఈ పథకాలవైపు గ్రాడ్యుయేట్లు ఆసక్తి కనబరుస్తున్నారు



తపాలా శాఖ పీఎల్ఐ స్కీం వివరాల పోస్టర్
తపాలా శాఖ కార్యాలయం

యాంటిసిపేటెడ్ ఎండోమెంట్ అస్యూరెన్స్

దీనిని మనీబ్యాక్ పాలసీ అంటారు. 19-45 సంవత్సరాల మధ్య గలవారు ఈ పాలసీకి అర్హులు. బీమా రూ. 20 వేల నుంచి రూ. 50 లక్షల వరకూ ఉంటుంది. పాలసీ కాలపరిమితి 15 నుంచి 20 సంవత్సరాలుగా నిర్ణయించారు. 15 ఏళ్ల పాలసీపై 6, 9, 12 ఏళ్లు పూర్తయితే 20 శాతం, మెచ్యూరిటీపై 40 శాతం బోనస్ లభిస్తుంది. 20 ఏళ్ల పాలసీపై 8, 12, 16 సంవత్సరాలు పూర్తయితే... 20 శాతం, మెచ్యూరిటీపై 40 శాతం చొప్పున బోనస్ లభిస్తుంది. ఈ స్కీంలో ఉన్న లబ్ధిదారులకు సంవత్సరానికొకసారి రూ. 1000కి రూ. 48 చొప్పున బోనస్ లభిస్తుంది.

హోల్ లైఫ్ అస్యూరెన్స్

ఈ పాలసీకి 19 నుంచి 55 సంవత్సరాల మధ్య గల వారు అర్హులు. బీమా రూ. 20 వేల నుంచి రూ. 50 లక్షల వరకూ ఉంటుంది. ప్రీమియం చెల్లించే వయస్సును 55, 58, 60 సంవత్సరాలుగా ఎంచుకునే అవకాశం కల్పించారు. నాలుగేళ్ల తర్వాత రుణం తీసుకునే వెసులుబాటు ఉంది. మూడేళ్ల దాటితే పాలసీ సరెండర్ చేసుకునే వీలుంటుంది. ఐదేళ్లలోపు సరెండర్ చేస్తే ఎలాంటి బోనస్‌లు వర్తించవు, కోతలు విధిస్తారు. ఏటా ప్రతి రూ. 1000కి రూ. 76 చొప్పున బోనస్ లభిస్తుంది. పాలసీదారుడికి 80 ఏళ్లు దాటినా లేదా మరణించినా.. వారసులకు బీమా సొమ్ము, బోనస్ ప్రయోజనాలను చెల్లిస్తారు.

కన్వర్టబుల్ హోల్ లైఫ్ అస్యూరెన్స్

ఈ పాలసీకి 19 నుంచి 50 సంవత్సరాల వారు అర్హులు. రూ. 20 వేల నుంచి రూ. 50 లక్షల వరకూ బీమా చెల్లింపులు చేయవచ్చు. మూడేళ్ల దాటితే ఎప్పుడైనా పాలసీ సరెండర్‌కు అవకాశం ఉంది. ఐదేళ్లలోపు సరెండర్ చేస్తే బోనస్ రాకపోగా.. కోతలు విధించే నిబంధనలు ఉన్నాయి. ప్రతి ఏటా రూ. 1000కి రూ. 76 చొప్పున బోనస్ లభిస్తుంది.

ఎండోమెంట్ అస్యూరెన్స్

ఈ పాలసీకి 19 నుంచి 55 సంవత్సరాల వారు అర్హులు. కనీస బీమా రూ. 20 వేలు. గరిష్ఠంగా రూ. 50 లక్షలు ఉంటుంది. పాలసీ తీసుకున్న మూడేళ్ల తర్వాత రుణ సదుపాయం, పాలసీ సరెండర్‌కు అవకాశం ఉంటుంది. ఐదేళ్ల దాటిన పాలసీల సరెండర్‌పై బోనసుల్లో కోతల విధింపు తప్పవు. ప్రతి ఏటా రూ. 1000కి రూ. 52 చొప్పున బోనస్ లభిస్తుంది.

జాయింట్ లైఫ్ అస్యూరెన్స్

ఈ పాలసీకి 21 నుంచి 45 ఏళ్ల వయస్సు గల దంపతులు అర్హులు. బీమా రూ. 20 వేల నుంచి రూ. 50 లక్షల వరకూ ఉంటుంది. పాలసీ కాలపరిమితి 5 నుంచి 20 ఏళ్లు. పాలసీ తీసుకున్న మూడేళ్ల తర్వాత రుణసదుపాయం ఉంటుంది. ఐదేళ్ల దాటిన పాలసీల సరెండర్‌పై బోనసుల్లో కోత ఉంటుంది. పాలసీదారుడి మరణానంతరం ప్రయోజనాలు భాగస్వామి లేదా వారసులకు వర్తిస్తాయి. ప్రతి ఏటా రూ. 1000కి రూ. 52 చొప్పున బోనస్ లభిస్తుంది. సింగిల్ ప్రీమియంతో దంపతులు బీమా కవరేజీని పొడిగించుకోవచ్చు.

చిల్డ్రన్ పాలసీ

పాలసీదారుల పిల్లల కోసమే ఈ పథకాన్ని తీసుకొచ్చారు. గరిష్ఠంగా ఇద్దరు పిల్లలకు బీమా చేసుకోవచ్చు. పిల్లల వయస్సు తప్పనిసరిగా 5 నుంచి 20 ఏళ్లలోపు ఉండాలి. పిల్లలకు గరిష్ఠంగా రూ. 3 లక్షలు లేదా పాలసీదారు బీమా ప్రకారం ఇన్సూరెన్స్ తీసుకోవచ్చు. పాలసీదారు(పిల్లల తండ్రి) వయస్సు 40 ఏళ్లు దాటి ఉండకూడదు. పాలసీదారు చనిపోతే పిల్లలపై తీసుకున్న బీమాకు ప్రీమియంలు చెల్లించనక్కర్లేదు. కాలపరిమితి తీరాక బీమా సొమ్ము, బోనస్‌లు వర్తిస్తాయి. రుణ సదుపాయం, సరెండర్ సౌకర్యాలు ఈ స్కీంలో ఉండవు. ప్రీమియంలు తల్లిదండ్రులే చెల్లించాలి. పిల్లలు ఆరోగ్యంగా ఉండాలి. వీరికి ఎలాంటి వైద్యపరీక్షలు నిర్వహించరు. ఎండోమెంట్ పాలసీ ప్రకారం బోనస్‌లు వర్తిస్తాయి.

దరఖాస్తు చేసేదిలా...

పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్‌ను తీసుకోవాలనుకునేవారు కావాల్సిన పత్రాలను విధిగా సంబంధిత అధికారులకు సమర్పించాలి. గ్రాడ్యుయేట్లు పదో తరగతి, డిగ్రీ సర్టిఫికెట్లు ఇవ్వాల్సి ఉంటుంది. పాలసీని బట్టి వివిధ వైద్య పరీక్షలు ఉంటాయి. స్మార్ట్‌ఫోన్ వినియోగదారులు పోస్ట్ ఇన్ఫో యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. లేదా సమీప పోస్టాఫీసును సంప్రదించి స్కీంలో భాగస్వాములు కావచ్చు.

మరిన్ని వివరాలకు www.indiapost.gov.in లాగిన్‌లో సంప్రదించి తెలుసుకునే అవకాశం కల్పించారు.

టీడీపీ జోలికొస్తే తొక్కేస్తాం

- తోపుదుర్తికి ఎమ్మెల్యే కందికుంట వార్నింగ్


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కదిరి ఎమ్మెల్యే కందికుంట

కదిరి, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): టీడీపీ జోలికొస్తే పాతాళానికి తొక్కేస్తామని రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డిని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ హెచ్చరించారు. పట్టణంలోని తన నివాసంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రకాశ్‌రెడ్డి రాజకీయ పరిజ్ఞానం లేకుండా నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఆయన పేరు ప్రకాష్ రెడ్డి కాదని.. ప్రొక్యాష్ రెడ్డి అని ఎద్దేవా చేశారు. కదిరిలో అవినీతికి తావులేదని, రాజకీయ నాయకులు తప్పుచేస్తే ఐదేళ్లకే వారికి ప్రజలు సమాధానం చెబుతారని అన్నారు. చారుమజుందార్ సమకాలికుడు ఎస్ఏ రఫూఫ్ పుట్టిన ప్రాంతం ఇది అని అన్నారు. కదిరి ప్రజలు సేవ చేస్తే ఆదరిస్తారని, అందుకే తానే నిదర్శనమని అన్నారు. తమకు హౌసింగ్ స్కామ్ గురించి తెలియదని అన్నారు. 'మీ ప్రభుత్వంలో ఆగిపోయిన కదిరి-ఎన్‌పీ కుంట రహదారిని రూ.24 కోట్లతో పూర్తి చేశాం. కోటి రూపాయల రోడ్డుకే గొప్పలు చెప్పుకుంటున్నావు..' అని విమర్శించారు. హంద్రీనీవా ఎన్టీఆర్ మానస పుత్రిక అని, దాన్ని పూర్తి చేసింది సీఎం చంద్రబాబు అని అన్నారు. తన లెక్సెస్ కారు గురించి ప్రకాష్ రెడ్డి ఇప్పుడు మాట్లాడుతున్నారని, 2009లోనే తనకు ఆ కారు ఉందని అన్నారు. కావాలంటే రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ పంపుతానని అన్నారు. కొవిడ్ సమయంలో ప్రతిపక్షంలో ఉన్నా పీపీ కిట్లు అందించామని, ప్రభుత్వం చేయలేని పని తాము చేసినందుకు కేసులు పెట్టలేదా అని ప్రశ్నించారు. తాను ఉంటానో పోతానో అని ప్రకాశ్‌రెడ్డి బెదిరిస్తున్నారని, ఇక్కడ భయపడేవారు ఎవరూ లేరని అన్నారు. 'దేశంలోనే అత్యధిక కేసులున్న మీ నాయకుడు జగన్ ఉంటాడో పోతాడోనన్న అనుమానం మీకు కలగలేదా?' అని ప్రశ్నించారు. సుప్రీం కోర్టులో తనకు వ్యతిరేకంగా ఏ కేసు లేదని, ప్రకాశ్‌రెడ్డి నోటికొచ్చినట్లు తలతిక్కగా మాట్లాడితే సరైన సమాధానం చెబుతామని అన్నారు. మర్యాదకు మర్యాదగా, అమర్యాదకు అమర్యాదగా సమాధానం చెబుతానని అన్నారు. 'నాకు ఓటు వేయకపోతే చచ్చిపోతా.. మీ కోసం ఆస్తులు అమ్ముకున్నా..' అని తానెప్పుడూ ప్రజలను అడుక్కోలేదని ఎద్దేవా చేశారు. నాయకుడిగా ఎదగాలంటే ప్రజలకు సేవ చేయాలని, అడుక్కోకూడదని అన్నారు. రాష్ట్రంలో గూగుల్ సంస్థ 15 బిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టడం, సీఆర్‌డీఏ కార్యాలయాన్ని ప్రారంభించడం ఒకే రోజు జరగడం శుభకరమని అన్నారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ రాజశేఖరాచారి, కౌన్సిలర్ రంగారెడ్డి, టీడీపీ పట్టణ అధ్యక్షుడు డైమెండ్ ఇర్ఫాన్, పార్టీ నాయకుడు ఇలాహీ పాల్గొన్నారు.

ప్రైవేటు బ్యాంకులను జాతీయం చేయాలి

- బ్యాంకు యూనియన్ నేత రుష్యేంద్రబాబు



నిరసన తెలుపుతున్న బ్యాంకు ఉద్యోగుల సంఘం నాయకులు

అనంతపురం క్లాక్‌టవర్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): ప్రైవేటు బ్యాంకులన్నింటినీ జాతీయం చేసి, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని బ్యాంకు యూనియన్ నేత రుష్యేంద్రబాబు.. కేంద్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అఖిల భారత ప్రైవేటు బ్యాంకు యూనియన్ విభాగం పిలుపుమేరకు మంగళవారం సాయంత్రం స్థానిక సాయినగర్‌లోని కోటక్‌బ్యాంకు ఎదుట బ్యాంకు ఉద్యోగులు నిరసన చేపట్టారు. రుష్యేంద్రబాబు మాట్లాడుతూ.. ప్రైవేటు బ్యాంకు యజమాన్యాలు.. ఉద్యోగుల పట్ల దారుణంగా వ్యవహరిస్తున్నాయన్నారు. శాశ్వత ఉద్యోగ నియామకాలు చేపట్టాలని కోరారు. అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులపై కక్ష సాధింపులు మానుకోవాలనీ, పని ఒత్తిడి తగ్గించాలన్నారు. కార్యక్రమంలో బ్యాంకు ఉద్యోగుల సంఘం నాయకులు మున్వర్ బాషా, రఘునాథ్‌రెడ్డి, శివారెడ్డి, లక్ష్మినారాయణరెడ్డి, శివానంద గుప్తా, శంకర్, భారతి పాల్గొన్నారు.

బస్సులు రాని ఊళ్లు

పదేళ్లుగా ఐదు గ్రామాలకు ఆర్టీసీ సేవలు బంద్

- ఆటో ప్రయాణాలతో గ్రామస్థుల అవస్థ


కమలాపురం-కొప్పలకొండ రోడ్డు

గార్లదిన్నె, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): మండలంలోని పలు గ్రామాలు ఆర్టీసీ బస్సు సౌకర్యం కోసం ఎదురు చూస్తున్నాయి. కమలాపురం, కొట్టాలపల్లి, కేకే తండా, కేశవాపురం, కొప్పలకొండ గ్రామాలకు గతంలో బస్సు సౌకర్యం ఉండేది. దీని ద్వారా విద్యార్థులు, ఆయా గ్రామాల ప్రజలు పాఠశాలలు, ఇతర అవసరమైన పనులకు గార్లదిన్నె, అనంతపురం వంటి ప్రాంతాలకు వెళ్లేవారు. అయితే దాదాపు పదేళ్ల కిందట ఆగ్రామాలకు ఆర్టీసీ బస్సు సర్వీసులను నిలిపేశారు. దీంతో ఆ ఐదు గ్రామాల ప్రజలు ఎక్కడి వెళ్లాలన్నా ఆటోలను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడింది. గ్రామాలకు రోడ్డు సౌకర్యం లేని రోజుల్లోనే బస్సులు సక్రమంగా వచ్చేవని, ఇప్పుడు అన్నీ బాగున్నా ఒక్క బస్సు రావడం లేదని ఆయా గ్రామల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదాలు జరుగుతుండటంతో భయం..భయంగా ఆటోలో ప్రయాణించాల్సి వస్తోందని వారు వాపోతున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులకు బస్సు సౌకర్యం కల్పించాలని ఎన్నిమార్లు విన్నవించినా ప్రయోజనం లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

పదేళ్ల నుంచి రావడం లేదు



గార్లదిన్నె నుంచి కమలాపురం, కొట్టాలపల్లి, కేకే తండా, కేశవాపురం, కొప్పలకొండ గ్రామాలకు పదేళ్ల నుంచి బస్సులు రావడం లేదు. దీంతో ప్రజలు ఆటోలను ఆశ్రయిస్తున్నారు. గతంలో ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం మూడు సార్లు గ్రామాలకు బస్సులు వచ్చేవి. దీంతో 5 గ్రామాలకు చెందిన ప్రజలు సరుకులు, ఎరువులు, మందులు కొనుగోలు చేసేందుకు గార్లదిన్నె, అనంతపురం పట్టణాలకు బస్సులోనే వెళ్లేవారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాఠశాలలకు బస్సులోనే వెళ్లే వారు. ఇప్పుడు బస్సులు రాకపోవడంతో ఆటోలే దిక్కయ్యాయి. - ఆంజనేయులు, కేశవాపురం

బస్సు సౌకర్యం కల్పించాలి



ఐదు గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలి. బస్సు సౌకర్యం లేక 5 గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామాలకు బస్సులు రాకపోవడంతో ఆటోలలో ప్రయాణం చేస్తు ప్రమాదాలకు గురవుతున్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాల్సి ఉంది. - పెద్ద ఆదినారాయణ, కేశాపురం

పంటల బీమాలో

అక్రమాలపై చర్యలు

- అప్పటి జేడీఏ చంద్రానాయక్, మరో ముగ్గురు అధికారులపై ఆర్టికల్ ఆఫ్ చార్జెస్ జారీ
- విచారణాధికారిగా ఏడీ విజయలక్ష్మి నియామకం
- నెల రోజుల్లో నివేదిక ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశం

అనంతపురం అర్బన్, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): విడపనకల్లు మండలం డొనేకల్లు పరిధిలో 2021 ఖరీఫ్ సీజన్‌లో భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలకు సంబంధించి బీమా చెల్లింపులో అక్రమాలకు పాల్పడ్డారన్న ఆరోపణలపై అప్పటి జేడీఏ చంద్రానాయక్, మరో ముగ్గురు అధికారులపై ఆర్టికల్ ఆఫ్ చార్జెస్‌ను ప్రభుత్వం జారీ చేసింది. 2021 ఖరీఫ్‌లో డొనేకల్లు రైతులకు రూ.10.39 లక్షల పంటల బీమా సొమ్ము చెల్లింపులో అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు వచ్చాయి. అప్పటి జేడీఏ చంద్రానాయక్, ఉరవకొండ ఏడీఏ పద్మజ, ఏఓ మధుమతి, డొనేకల్లు వీఏఏ విజయభాస్కర్‌పై ఆర్టికల్ ఆఫ్ చార్జెస్‌ను జారీ చేశారు. ఈ వ్యవహారంలో వ్యవసాయ శాఖ కమిషనరేట్ అదనపు సంచాలకురాలు (ఏడీ) విజయలక్ష్మిని విచారణాధికారిగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సహాయ విచారణ అధికారిగా ప్రస్తుత జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మను నియమించారు. నెల రోజుల్లోగా విచారణ పూర్తి చేసి, సమగ్ర నివేదికలు సమర్పించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

ఖాతా ఖాళీ చేసిన ఏపీకే ఫైల్

అనంతపురంరూరల్, అక్టోబరు14(ఆంధ్రజ్యోతి): మొబైల్‌కు వచ్చిన ఏపీకే ఫైల్‌ను టచ్ చేయగానే.. బ్యాంకు ఖాతాలోని సొమ్ము మాయమైంది. దీంతో మండలంలోని కురుగుంటకు చెందిన అశోక్‌కుమార్ బోరుమన్నాడు. సోమవారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో తెలిసిన వ్యక్తి నంబరు నుంచి పీఎం కిసాన్ ఏపీకే ఫైల్ అశోక్‌కుమార్ ఫోన్‌కు వచ్చింది. పీఎం కిసాన్ జాబితా అనుకుని ఫైల్ ఓపెన్ చేశాడు. వెంటనే అతడి ఖాతాలకు ఓటీపీలు వచ్చాయి. రూ.15వేల చొప్పున నాలుగు సార్లు, రూ.4 వేలు, రూ.500 బ్యాంకు ఖాతా నుంచి నగదు బదిలీ అయింది. ఒక్కసారిగా ఓటీపీలు రావడం, నగదు బదిలీ అవుతుండడంతో ఖాతాలోని సొమ్మును తెలిసినవారికి పంపే ప్రయత్నం చేశాడు. కొంతమేర బదిలీ చేయగలిగాడు. అప్పటికే రూ.64,500 మోసగాళ్లు కొట్టేశారు. విషయాన్ని బ్యాంకు అధికారుల దృష్టికి తీసుకెళ్లాడు. సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయడానికి వెళ్లగా.. వారు అందుబాటులో లేకపోవడంతో వెనుదిరిగాడు. మాయమైన సొమ్ము హ్యాకర్ల ఖాతాల్లోకి కాకుండా స్వైప్ కార్డులోకి జమ చేసుకున్నట్లు చెప్పుకొచ్చాడు.

మైనార్టీలు కర్తవ్యం తెలుసుకోవాలి

- ఆవాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అబ్దుల్లా చిస్తి


ప్రసంగిస్తున్న ఆవాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అబ్దుల్లా చిస్తి

అనంతపురం టౌన్, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): ప్రస్తుత రాజకీయ పరిణామాల్లో మైనార్టీలు తమ కర్తవ్యాన్ని తెలుసుకోవాలని ఆవాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహ్మద్ అబ్దుల్లా చిస్తి పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో ఆవాజ్ జిల్లా కార్యదర్శి వలి అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. అమెరికా ఏక ధ్రువ ప్రపంచంగా ఉన్న పరిస్థితులకు భిన్నంగా షాంగై, బ్రిక్స్ కూటములు అంటూ బహుళ ధ్రువ ప్రపంచం వైపుగా అడుగులు వేస్తోందని, ఇది శుభ పరిణామమన్నారు. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం తన మతోన్మాద ఎజెండాను అమలు చేయడంలో ఎక్కడా వెనక్కు తగ్గడం లేదన్నారు. దేశవ్యాప్తంగా మైనార్టీలపై వక్ఫ్ సవరణ చట్టం, హిజాబ్, హలాల్ అజాన్ నమాజ్ అంటూ దాడులు జరుగుతున్నాయని, దీనికి వ్యతిరేకంగా లౌకిక శక్తులన్నీ కలిసి పోరాడాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకుడు రామిరెడ్డి, ఆవాజ్ నగరాధ్యక్షుడు మసూద్, ఇర్ఫాన్, గఫూర్, జీవ, హిస్మాయిల్, హాజీ లతీఫ్, గౌస్, చాంద్‌బాషా, ఫయాజ్, ఆజం తదితరులు పాల్గొన్నారు.

లగాన్ దందా..!

(5వ పేజీ తరువాయి)

మరో ప్రత్యేకత ఏంటంటే ఒక వాహనానికి పర్మిట్ తీసుకుని, పలుసార్లు రవాణా చేస్తుంటారు. గనులు, పన్నుల శాఖ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తుండటంతో వారి అక్రమాలకు అడ్డూ అదుపూ లేకుండా పోతోందన్న వాదనలు వినిపిస్తున్నాయి.

ఆదాయానికి గండి

గ్రానైట్ పాలిషింగ్ విషయంలో జీరో వ్యాపారం చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. ఒక్కో వాహనంలో ఒకట్రెండు గుండ్లు తీసుకొస్తారు. గ్రానైట్‌కు ఇదివరకు జీఎస్టీ 12శాతం చెల్లించాల్సి ఉండేది. జీఎస్టీ శ్లాబుల మార్పు నేథ్యంలో 12శాతం నుంచి 5శాతానికి తగ్గించారు. అయినా వారిలో మార్పు రాలేదు. ఇన్‌వాయిస్, వే బిల్లు లేకుండానే అక్రమంగా తరలిస్తున్నారు. ఇప్పుడు పన్నుల శాఖకు ప్రతి నెలా రూ.15లక్షల నుంచి రూ.20లక్షల వరకు జీఎస్టీ ఎగవేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ లెక్కన ఏటా రూ.2.50కోట్ల వరకు ఆదాయానికి గండి పడుతోంది. ఇక పట్టుబడిన సమయాల్లో జరిమానా వేస్తే అది మరింత అధికమయ్యే అవకాశం ఉంది. పన్నుల శాఖ అధికారులు ఆ ప్రాంతాల్లో ఏమాత్రం తనిఖీలు చేయడం లేదనే ఆరోపణలున్నాయి. ఇందుకు ఆమ్యామ్యాలే ప్రధాన కారణమని తెలుస్తోంది.

గనుల శాఖ ఆదాయం ఏదీ...?

ఇతర జిల్లాల నుంచి గ్రానైట్ గుండ్లను తీసుకొచ్చి ఇక్కడ పాలిషింగ్ చేసి అక్రమంగా రవాణా చేస్తున్నారు. ఈ వ్యవహారంలో గనుల శాఖ స్థానిక అధికారుల నుంచి జిల్లా ఉన్నతాధికారుల వరకు ముడుపులు అందుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. క్యూబిక్ మీటర్‌కు 5వేల పైచిలుకు చెల్లించాలి. 17టన్నుల గ్రానైట్ గుండుకు రూ.30వేలకుపైగా పర్మిట్ రూపంలో చెల్లించాలి. ఇదంతా ఎగ్గొడుతున్నారు. గనుల శాఖకు తాడిపత్రి పరిధి నుంచి వచ్చిన ఆదాయం చూస్తే అక్రమాలు ఏస్థాయిలో జరుగుతున్నాయో తెలుస్తుంది. 2024-25 సంవత్సరానికి సంబంధించి తాడిపత్రి పరిధిలో రూ.75కోట్లు లక్ష్యం విధించగా..రూ.41.50కోట్ల ఆదాయం వచ్చింది. ఈ ఏడాదికి రూ.66కోట్లు లక్ష్యం కాగా.. సెప్టెంబరు 15 వరకు రూ.30.82 కోట్లు సమకూరింది.

పనులను వేగవంతం చేయండి : ఎమ్మెల్యే


సమీక్ష నిర్వహిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

అనంతపురం క్రైం, అక్టోబరు 14 (ఆంధ్ర జ్యోతి): పెండింగ్ పనులను డిసెంబరులోపు పూర్తి చేయాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అధికారులకు సూచించారు. నగరంలోని తన క్యాంపు కార్యాలయంలో పీఆర్ అధికారులతో మంగళవారం సమీక్ష నిర్వహించారు. రూ.11 కోట్లతో 22 బీటీ రోడ్ల నిర్మాణం చేపడితే.. రూ.6 కోట్ల పనులు పూర్తయ్యాయని, మిగిలినవి ఎప్పటిలోగా పూర్తి చేస్తారని అధికారులను ప్రశ్నించారు. రూ.22.08 కోట్లతో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణం 98 శాతం పూర్తయిందని, మిగిలిన పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. కొత్తగా మరో రూ.3.19 కోట్ల పనులు మంజూరయ్యాయని, వాటిని త్వరగా ప్రారంభించాలని సూచించారు. వైసీపీ ప్రభుత్వంలో అసంపూర్తిగా వదిలేసిన 18 విలేజ్ క్లినిక్ పనుల గురించి ఆమె ఆరా తీశారు. త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. విలేజ్ హెల్త్ క్లినిక్‌లు, గ్రామ సచివాయ భవన నిర్మాణాలను సైతం త్వరగా పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తేవాలని అన్నారు. సమావేశంలో పీఆర్ ఈఈలు, డీఈలు, ఏఈలు పాల్గొన్నారు.

ఎస్కేయూలో కొత్త కోర్సు



కోర్సు పోస్టర్లను ఆవిష్కరిస్తున్న వీసీ, రిజిస్ట్రార్ తదితరులు

అనంతపురం రూరల్, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలోని సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్, ఇంటర్‌ప్రెన్యూర్‌షిప్, ఇంక్యుబేషన్ (సిఎస్‌డిఈఐ), అటల్ ఇంక్యుబేషన్ సెంటర్ భాగస్వామ్యంతో సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్, టెస్టింగ్ సర్టిఫికెట్ కోర్సును ప్రారంభించారు. అందుకు సంబంధించిన పోస్టర్లను వీసీ ఆచార్య అనిత, రిజిస్ట్రార్ రమేష్‌బాబు మంగళవారం వర్సిటీలో ఆవిష్కరించారు. వీసీ మాట్లాడుతూ.. ప్రస్తుత మార్కెట్ అవసరాలకు అనుగుణంగా విలువ ఆధారిత సర్టిఫికేషన్ కోర్సులను ప్రవేశపెట్టి, విద్యార్థుల్లో సాంకేతిక, వ్యాపార, ఆవిష్కరణ నైపుణ్యాలను పెంపొందిస్తున్నాం. కొత్త కోర్సు ఐటీ రంగంలో కెరీర్ నిర్మించాలనుకునే పీజీ విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. గ్రామీణ యువతకు ఉద్యోగావకాశాలు వస్తాయన్నారు. కార్యక్రమంలో సీఎస్‌డీఈఐ కోఆర్డినేటర్ డా.కృష్ణుడు, ఎస్కేయూ వైస్ ప్రిన్సిపాల్ మునినారాయణప్ప, సీడీసీ డీన్ రామ్‌గోపాల్, అటల్ ఇంక్యుబేషన్ సెంటర్ సీఈఓ చంద్రమౌళి, సీఎస్‌డీఈఐ మెంటార్ సాయిప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

అనంతపురం ప్రెస్‌క్లబ్, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): తపాలాశాఖ ఆధ్వర్యంలో అమలయ్యే జీవిత బీమా డైరెక్ట్ ఏజెంట్ల నియామకాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్న ఆ శాఖ సూపరింటెండెంట్ అమర్‌నాథ్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. యువతీయువకులు తపాలాశాఖ సూపరింటెండెంట్ కార్యాలయంలోగానీ, అనంతపురం డివిజన్‌లోని ఏ తపాలా శాఖ కార్యాలయంలోగానీ దరఖాస్తులను పొందవచ్చన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు 18 సంవత్సరాలు పైబడిన వారై ఉండి, 10వ తరగతి ఉత్తీర్ణత, అపై విద్యార్హత తదితర ధ్రువీకరణ పత్రాలతో ఈనెల 21లోపు పోస్టల్ డివిజన్ సూపరింటెండెంట్ కార్యాలయంలో ధరఖాస్తులను అందజేయాలన్నారు. వివరాలకు టవర్‌క్లాక్ సమీపంలోని ప్రధాన తపాలా కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

ఉపకార వేతనాలకు..

అనంతపురం ప్రెస్‌క్లబ్, అక్టోబరు14(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లాలోని మాజీ సైనికులు, వితంతువులకు సంబంధించిన పిల్లలు ప్రధానమంత్రి ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సైనిక సంక్షేమ శాఖాధికారి తిమ్మప్ప మంగళవారం ప్రకటనలో తెలిపారు. కేంద్రీయ సైనిక్ బోర్డు 2025-26 విద్యాసంవత్సరానికి సంబంధించి ప్రధానమంత్రి ఉపకార వేతన పథకం కింద వృత్తివిద్యా డిగ్రీ(మొదటి సంవత్సరం), ఎంబీబీఎస్, బీడీఎస్, ఎంసీఏ, బీటెక్‌లకు సంబంధించి అర్హత కలిగిన మాజీ సైనికుల పిల్లలు డిసెంబరు 31వ తేదీలోపు ధరఖాస్తు చేసుకోవాలన్నారు. ఉమ్మడి జిల్లాలోని మాజీ సైనికుల పిల్లలందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వివరాలకు 08554-241146 నంబరులో సంప్రదించాలని కోరారు.

టెట్‌ను నిరసిస్తూ 24న ఢిల్లీలో ధర్నా

అనంతపురం విద్య, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 24న ఢిల్లీలో ధర్నా చేపడుతున్నట్లు ఆప్టా జిల్లా అధ్యక్షుడు వెంకటరత్నం తెలిపారు. భారతప్రాథమిక ఉపాధ్యాయ సమాఖ్య(ఏబీపీటీఎఫ్) ఆధ్వర్యంలో చేపట్టే ఈ ధర్నాకు అనంతటీచర్లు రతలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు. సమాఖ్య కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ దేశంలో ఇన్‌సర్వీస్ టీచర్లు తప్పనిసరిగా టెట్ ఉత్తీర్ణత పొందితేనే ప్రమోషన్లు ఇవ్వాలని సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. దీన్ని వ్యతిరేకిస్తూ ఇప్పటికే తమ సమాఖ్య రివ్యూ పిటిషన్ వేసినట్లు తెలిపారు. కేంద్రంపై మరింత ఒత్తిడి తీసుకురావడం కోసం ఈనెల 24న ఢిల్లీలో ధర్నా చేపట్టనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

వ్యాపారి ఖాతా నుంచి రూ.4.22 లక్షలు మాయం

యాడికి, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): మండలకేంద్రానికి చెందిన పట్టుచీరల వ్యాపారి కాలువ శ్రీనివాసులు బ్యాంకు ఖాతా నుంచి సైబర్ నేరగాళ్లు రూ.4.22లక్షల సొమ్ము కాజేశారు. బాధితుడు తెలిపిన మేరకు మంగళవారం తన ఫోన్‌పేలోని యూపీఐ నుంచి వివిధ మొత్తాల్లో రూ.4.22లక్షలు అమౌంట్ విత్‌డ్రా అయినట్లు మెసేజ్‌లు వచ్చాయన్నారు. నగదు ఎందుకు విత్‌డ్రా అవుతుందో తెలియక వెంటనే బ్యాంకు ఖాతా ఉన్న తాడిపత్రిలోని హెచ్‌డీఎఫ్‌సీ శాఖకు వెళ్లాడు. అక్కడి అధికారులతో మాట్లాడి అకౌంట్‌ను హోల్డ్ చేయించాడు. దీనిపై సైబర్‌క్రైం పోలీసులకు ఫిర్యాదు చేస్తానని బాధితుడు శ్రీనివాసులు తెలిపాడు.

నేటి నుంచి సీకే నాయుడు క్రికెట్ టోర్నీ

అనంతపురం క్లాక్‌టవర్, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): సీకే నాయుడు అండర్-23 క్రికెట్ టోర్నీ బుధవారం నుంచి ప్రారంభం కానున్నట్లు జిల్లా క్రికెట్ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ప్రకాష్‌రెడ్డి, భీమలింగారెడ్డి తెలిపారు. అనంతపురం క్రికెట్ గ్రౌండ్‌లో ఆంధ్ర, ఢిల్లీ జట్ల మధ్య మ్యాచ్ జరగనుంది. ఇప్పటికే ఇరు జట్ల క్రీడాకారులు స్టేడియానికి చేరుకుని ప్రాక్టీస్ ప్రారంభించారన్నారు. బీసీసీఐ నిబంధనల మేరకు మ్యాచ్‌కు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వారు తెలిపారు.

వివాహిత ఆత్మహత్య



రేవతి (ఫైల్)

తనకల్లు, అక్టోబరు14(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో మంగళవారం ఉదయం రేవతి (35) అనే మహిళ ఆత్మహత్య చేసుకున్నట్లు తనకల్లు పోలీసులు తెలిపారు. పరాకువాండ్లపల్లికి చెందిన రేవతిని ఓబులదేవరచెరువు మండలం మలకవారిపల్లికి చెందిన రామాంజనేయులుకు ఇచ్చి వివాహం చేశారు. వీరికి పది, ఏడో తరగతి చదువుతున్న ఇద్దరు కుమారులున్నారు. గత కొంతకాలంగా రేవతి మానసిక రుగ్మతతో బాధపడుతోంది. ఈనేపథ్యంలో తల్లి శాంతమ్మ మలకవారిపల్లికి వెళ్లి కుమార్తె, అల్లుడిని సోమవారం తనకల్లుకు తీసుకొచ్చింది. కర్ణాటక ప్రాంతానికి వెళ్లి వైద్య చికిత్స చేయించుకోవాలని వారికి సూచించింది. అయితే మంగళవారం ఉదయం రామాంజనేయులు భార్యను పుట్టింటిలోనే వదిలి ఓబులదేవరచెరువుకు వెళ్లాడు. కొద్ది సేపటి తర్వాత ఇంట్లో ఎవరూ లేని సమయంలో రేవతి చీరతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. దీన్ని గమనించిన తల్లి, చుట్టుపక్కల వారి సాయంతో రేవతిని తనకల్లు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించింది. పరీక్షించిన డాక్టర్లు మృతి చెందినట్లు నిర్ధారించారు. పోలీసులు క్లూస్ టీం, ఆర్‌ఎఫ్‌ఎస్‌ఎల్ బృందంతో విచారణ నిర్వహించారు. తల్లి శాంతమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని, మృతదేహాన్ని కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు హెడ్ కానిస్టేబుల్ రామాంజనేయులు తెలిపారు.

హోంగార్డు ఆత్మహత్యాయత్నం

గోరంట్ల, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): మండలకేంద్రానికి చెందిన హోంగార్డు శ్రీనివాసులు సోమవారం రాత్రి ఆత్మహత్యకు యత్నించాడు. ఈయన ప్రస్తుతం పుట్టపర్తి హెడ్‌క్వార్టర్స్‌లో గేట్ డ్యూటీ చేస్తున్నాడు. అయితే సోమవారం రాత్రి గోరంట్లలోని తన నివాసంలో విష ద్రావకాన్ని తాగాడు. అస్వస్థతకు గురైన అతడిని కుటుంబసభ్యులు గోరంట్ల ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఆర్థిక ఇబ్బందులతోనే హోంగార్డు ఆత్మహత్యకు యత్నించినట్లు సమాచారం.

టమోటా కిలో రూ.20

అనంతపురం రూరల్, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): స్థానిక కక్కలపల్లి టమోటా మార్కెట్‌లో మంగళవారం కిలో టామోటా గరిష్ఠంగా రూ.20తో అమ్ముడుపోయినట్లు రాప్తాడు మార్కెట్ యార్డు కార్యదర్శి రూప్‌కుమార్ తెలిపారు. మార్కెట్‌కు 1650 టన్నుల టమోటా కాయలు వచ్చాయన్నారు. టమోటా కిలో కనిష్ఠ ధర రూ.10, సరాసరి ధర రూ.14తో విక్రయాలు జరిగాయని పేర్కొన్నారు.

గూగుల్.. గేమ్ చేంజర్

(5వ పేజీ తరువాయి)

కోర్టులకు వేసి సమస్యలు సృష్టిస్తూ... సైకో మాటలతో ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూస్తున్నారంటూ ఆయన మండిపడ్డారు.

సువర్ణాక్షరాలతో లిఖించే సమయం: అంబికా

అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.... ఇది ఆంధ్రప్రదేశ్ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించే సమయం అన్నారు. ప్రపంచం ఇప్పుడు సిటీ ఆఫ్ డెస్టినిటీ అయిన విశాఖ వైపు చూసేలా సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ చేశారని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర విభజన తర్వాత ఆర్థిక ఇబ్బందులున్న నేపథ్యంలో సీఎం చంద్రబాబు అభివృద్ధి చేయడానికి ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. ప్రపంచ పటంలో ఏపీ కనిపించే స్థాయికి తీసుకెళ్లారన్నారు. యువగళంలో నారా లోకేశ్.. యువతకు 20 లక్షల ఉద్యోగాలు ఇప్పిస్తానన్న ఆలోచనతో ముందుకెళ్తున్నారన్నారు. అనేక సంస్థలు, విదేశీ పెట్టుబడులను తీసుకొస్తున్నారన్నారు. అనంతపురం జిల్లాలో ఇటీవల రూ.20 వేల కోట్ల పెట్టుబడులతో కంపెనీని తీసుకురావడం, కర్నూలులో సోలార్ హబ్ వంటి పరిశ్రమలు తీసుకొచ్చారన్నారు. వీరి దార్శనికతకు, సమర్థతకు కృతజ్ఞతలు చెబుతున్నామన్నారు. గత ఐదేళ్లలో ఏనాడూ వైసీపీ ప్రభుత్వం ఒక్క ఐటీ కంపెనీ తీసుకురాలేదన్నారు. ఒక్క బిల్డింగ్ కూడా కట్టలేదన్నారు. సీఎం, లోకేశ్.. ఏపీ సర్వతోముఖాభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు.

టెక్ ప్రపంచంలోకి ఏపీ: దగ్గుపాటి

విశాఖకు గూగుల్ క్లౌడ్ డేటా సెంటర్ రావడంతో టెక్ ప్రపంచంలో ఏపీ కీలకంగా మారిందని, ఈ రోజు చరిత్రలో నిలిచిపోతుందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వరప్రసాద్ పేర్కొన్నారు. గూగుల్ సెంటర్ ఏర్పాటుకు ఒప్పందం కుదరడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రాభివృద్ధిలో ఇది సువర్ణ అధ్యాయం అని అన్నారు. సీఎం చంద్రబాబు కృషి వల్ల మైక్రోసాఫ్ట్ హైదరాబాద్‌కు వచ్చిన తర్వాత అనేక ఐటీ కంపెనీలు వచ్చాయని గుర్తు చేశారు. హైటెక్ సిటీ ప్రపంచంలోనే ప్రత్యేక గుర్తింపు పొందిందని అన్నారు. గూగుల్ రావడంతో విశాఖ నగరానికి అదే స్థాయి గుర్తింపు వస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ చేస్తున్న కృషికి ఈ డేటా సెంటర్ నిదర్శనమని అన్నారు.

చంద్రబాబు నిబద్ధతకు నిదర్శనం: పూల నాగరాజు



ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఐటీశాఖ మంత్రి నారా లోకేశ్ రాష్ట్రాభివృద్ధి కోసం అహర్నిశలు పనిచేస్తున్నారని ఆర్టీసీ రీజినల్ చైర్మన్ పూల నాగరాజు పేర్కొన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొచ్చేందుకు వారు ఎంతో కృషిచేస్తున్నారన్నారు. ఈ మేరకు విశాఖలో ఏఐ హబ్ ఏర్పాటుకు గూగుల్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు చేసుకున్న ఒప్పందం నేపథ్యంలో... పూల నాగరాజు 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నిబద్ధత, పాలనతోనే రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువెత్తుతున్నాయన్నారు. రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు అనుకూల పరిస్థితులను రాష్ట్ర ముఖ్యమంత్రి కల్పిస్తున్న నేపథ్యంలోనే పారిశ్రామిక దిగ్గజాలు పరిశ్రమలు పెట్టేందుకు ఉత్సాహం చూపుతున్నారన్నారు. అందులో భాగంగానే... రూ.1.33 లక్షల కోట్ల పెట్టుబడులతో డేటా సెంటర్ తీసుకురావడం గర్వకారణమన్నారు. 2 లక్షల మంది యువతకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్ కృషి అభినందనీయమన్నారు. చంద్రబాబు నాడు తెచ్చిన మైక్రోసాఫ్ట్ హైదరాబాద్‌లో టెక్నాలజీని ఎంత అభివృద్ధి చేసిందో... రాష్ట్రంలో గూగుల్ సైతం విశాఖకు భవిష్యత్తును ఇస్తుందనడంలో సందేహం లేదన్నారు. రాష్ట్రానికి ఏఐ హబ్‌ను తీసుకొచ్చినందుకు రాయలసీమ ప్రజల పక్షాన ముఖ్యమంత్రి చంద్రబాబు, నారా లోకేశ్‌కు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానన్నారు.

శుభపరిణామం: అంజినప్ప

హిందూపురం: గూగుల్ టెక్ సంస్థ విశాఖకు రావడం శుభపరిణామమని టీడీపీ శ్రీసత్యసాయి జిల్లా అధ్యక్షుడు కొల్లకుంట అంజినప్ప పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో మైక్రోసాఫ్ట్ వంటి సంస్థలను తీసుకొచ్చి అభివృద్ధి చేశారని, నేడు విశాఖకు గూగుల్ టెక్ సంస్థను తీసుకొచ్చి నవ్యాంధ్ర ముఖచిత్రాన్ని సీఎం చంద్రబాబు మార్చబోతున్నారని దీమా వ్యక్తం చేశారు. ప్రపంచ టెక్ దిగ్గజాలతో సమావేశమై, రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొస్తున్నారని, యువతకు ఉద్యోగ అవకాశాలు సృష్టించి, అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందేలా చంద్రబాబు కృషి చేస్తున్నారని కొనియాడారు.

గర్వకారణం: ప్రకాష్‌నాయుడు



ప్రపంచ స్థాయి సంస్థ గూగుల్ క్లౌడ్ సెంటర్ ఏపీకి రావడం గర్వకారణమని ఆంధ్రప్రదేశ్ మాసాంభివృద్ధి సంస్థ చైర్మన్, చంద్రదండు వ్యవస్థాపకుడు ప్రకాష్ నాయుడు పేర్కొన్నారు. నగరంలోని తన కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. యువత, నిరుద్యోగులు ఉద్యోగాల కోసం ఇతర దేశాలకు వెళ్లకుండా ఏపీలోనే ఉండాలన్న సంకల్పంతో సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్ ఎంతగానో శ్రమించి డేటా సెంటర్‌ను తీసుకొచ్చారన్నారు. ఏడాదికిపైగా పలు దేశాల్లో పర్యటించి చర్చలు జరిపి, ఏపీలో పెట్టుబడులు పెట్టేలా ఆకర్శించారన్నారు.మంత్రి లోకేశ్ అటు విద్యారంగంలో, ఇటు ఐటీ రంగంలో ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నారన్నారు. బీటెక్, ఎంటెక్ చదివి విదేశాలకు వెళ్లే పరిస్థితుల్లో ఎంతో ప్రసిద్ధి గాంచిన సంస్థను ఏర్పాటుచేయనుండడం ఏపీ ప్రజలకు గర్వకారణం అన్నారు. జగన్ ఐదేళ్ల పాలనలో ఒక్క పరిశ్రమైనా వచ్చిందా అని ప్రశ్నించారు. పట్టుమని పది ఉద్యోగాలు కూడా ఇవ్వలేదన్నారు. ఆయన హయాంలో మద్యం ఏరులై పారిందనీ, అది తాగి సమాన్య కూలీలు, రైతులు, బడుగులు బలయ్యారన్నారు. అందుకు జగన్ కారణం అంటూ ఫైర్ అయ్యారు. కూటమి ప్రభుత్వంలో ఐటీ ద్వారా వేలాది కుటుంబాలను నిలబెట్టే పనిని సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ చేస్తున్నారని ఆయన వివరించారు. జగన్.. గుడులు, బడులు, కొండలు, భూములు దోచడమే కాకుండా మద్యంలో లక్ష కోట్ల అవినీతికి పాల్పడ్డాడంటూ మండిపడ్డారు. జగన్ అనే భూతాన్ని రాష్ట్రం నుంచీ, దేశం నుంచీ తరిమికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు.

రాష్ట్ర అభివృద్ధికి ఊతం: అమిలినేని

విశాఖలో ఏఐ హబ్ ఏర్పాటుకు ఢిల్లీలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఐటీశాఖ మంత్రి నారా లోకేశ్ చేసుకున్న ఒప్పందం రాష్ట్రాభివృద్ధికి మరింత ఊతమిస్తోందని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు అన్నారు. గూగుల్‌తో ఢిల్లీలో చారిత్రాత్మక ఒప్పందాన్ని కుదుర్చుకుని మంగళవారం గన్నవరం ఎయిర్‌పోర్టులో దిగిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్‌ను ఎమ్మెల్యే సురేంద్రబాబు కలిశారు. వారికి పుష్పగుచ్ఛాలు అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు. విశాఖలో ఏఐ హబ్‌పై ఐదేళ్లలో 15 బిలియన్ డాలర్ల పెట్టుబడులు తీసుకురావడం ద్వారా రాష్ట్రం మరింత పురోగతి సాధిస్తుందని ఆయన 'ఆంధ్రజ్యోతి'తో స్పష్టం చేశారు. కేంద్రం సహకారం, రాష్ట్ర ప్రభుత్వ మద్దతుతో విశాఖపట్నంలో గిగా వాట్ సామర్థ్యంతో ఏఐ హబ్ ఏర్పాటు చేసేందుకుగానూ 15 బిలియన్ డాలర్లను పెట్టుబడి పెట్టేందుకు గూగుల్ సంస్థ ఒప్పందం కుదుర్చుకోవడం ఓ చారిత్రాత్మక అంశమన్నారు. అమెరికా తరువాత ప్రపంచంలో గూగుల్‌ను నిర్మించబోయే అతిపెద్ద ఏఐ హబ్ నిర్మాణానికి 15 బిలియన్ డాలర్లంటే... రూ.1.33 లక్షల కోట్లు పెట్టుబడి పెట్టబోతున్నట్లు ఏకంగా గూగుల్ క్లౌడ్ గ్లోబల్ సీఈఓ థామస్ కురియన్ ప్రకటించడం చూస్తుంటే... రాష్ట్రాభివృద్ధిపై ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటీశాఖ మంత్రి నారా లోకేశ్ చిత్తశుద్ధి ఏపాటిదో అర్థమవుతోందన్నారు. ఒక్కమాటలో చెప్పాలంటే... గూగుల్‌తో ఒప్పందం రాష్ట్రానికి ఒక గేమ్ చేంజర్‌గా మారబోతోందనడంలో సందేహం లేదన్నారు. 2047కు వికసిత్ భారత్-వికసిత్ ఆంధ్రప్రదేశ్ కల సాకారం కాబోతోందనడానికి గూగుల్ గేమ్ చేంజరే నిదర్శనమన్నారు.



గన్నవరం విమానాశ్రయంలో ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

గుంతకల్లు మీదుగా ప్రత్యేక రైళ్లు

గుంతకల్లు, అక్టోబరు14(ఆంధ్రజ్యోతి): రద్దీ నియంత్రణ కోసం గుంతకల్లు మీదుగా ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు రైల్వే అధికారులు మంగళవారంలో ప్రకటనలో తెలిపారు. జల్నా-తిరుచానూరు ప్రత్యేక రైలు (07653) ఈ నెల 19నుంచి నవంబరు 30 వరకూ ఆదివారాలలో నడుపుతామన్నారు. ఈ రైలు పార్బూరు, సేలు, పర్బని, గంగాఖేర్, పర్లి వైజ్‌నాథ్, లాతూరు రోడ్డు, లాతూరు, ధారాషివ్, బర్సి టౌన్, కురుద్వాడి, షోలాపూర్, దుధని, గంగాపూర్ రోడ్, కలబురగి, షాహాబాద్, వాడి, యాదగిరి, క్రిష్ణా, రాయచూరు, మంత్రాలయం రోడ్డు, ఆదోని, గుంతకల్లు, అనంతపురం, ధర్మవరం, కదిరి, మదనపల్లె, పీలేరు, పీలేరు, పాకాల, తిరుపతి స్టేషన్ల మీదుగా తిరుచానూరుకు చేరుకుంటుందన్నారు. తిరుచానూరు-జల్నా ప్రత్యేక రైలు (07654) ఈ నెల 20 నుంచి డిసెంబరు 1 వరకూ సోమవారాలలో నడపనున్నట్లు తెలియజేశారు. ఈ రైలు రేణిగుంట, రాజంపేట, కడప, యరరగుంట్ల, తాడిపత్రి, గుత్తి, గుంతకల్లు, ఆదోని, మంత్రాలయం రోడ్డు, రాయచూరు, క్రిష్ణా, యాదగిరి, వాడి, షాహాబాద్, కలబురగి, గగాపూర్ రోడ్డు, దుధాని, షోలాపూర్, కురుద్వాడి, బర్సి టౌన్, లాతూరు, లాతూరు రోడ్డు, పర్లి వైజ్‌నాథ్, గంగాఖేర్, పర్బని, సేలు, పార్బూర్ స్టేషన్ల మీదుగా జల్నాకు చేరుతుందన్నారు.

రైళ్ల రద్దు

గుంతకల్లు మీదుగా వెళ్లే రెండు రైళ్లను రద్దు చేసినట్లు రైల్వే అధికారులు తెలియజేశారు. జల్నా-తిరుచానూరు (07601) ప్రత్యేక రైలును ఈ నెల 19 నుంచి 26 వరకూ, దీని తిరుగు ప్రయాణపు రైలు (07602)ను ఈనెల 20 నుంచి 27 వరకూ రద్దు పరచినట్లు తెలిపారు.

17న జిల్లాస్థాయి సెమినార్

అనంతపురం విద్య, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ, జడ్పీ, మున్సిపల్ ఉన్నతపాఠశాలల్లో 8, 9, 10 తరగతుల విద్యార్థులకు ఈనెల 17న జిల్లాస్థాయి సైన్స్ సెమినార్ నిర్వహిస్తున్నట్లు డీఈఓ ప్రసాద్‌బాబు,సైన్స్ సెంటర్ క్యూరేటర్ బాలమురళీకృష్ణ మంగళవారం ప్రకటనలో తెలిపారు. తొలుత పాఠశాల స్థాయిలో బుధవారం సెమినార్ నిర్వహించి విజేతలను మండలస్థాయికి పంపాలన్నారు. మండలస్థాయిలో గురువారం నిర్వహించి ప్రతిభ కనబరచిన ఇద్దరిని జిల్లాస్థాయి సెమినార్‌కు పంపాలన్నారు. ఇక్కడ విజేతలుగా నిలిచిన వారిని రాష్ట్ర స్థాయికి ఎంపిక చేస్తామన్నారు.

నేడు ఫెన్సింగ్ ఎంపిక పోటీలు

అనంతపురం క్లాక్‌టవర్, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లాస్థాయి సబ్‌జూనియర్ ఫెన్సింగ్ ఎంపిక పోటీలు బుధవారం ఉదయం జిల్లా కేంద్రంలోని కొవ్వూర్‌నగర్‌లోగల విద్యారణ్య పాఠశాల ఆవరణలో నిర్వహించనున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు మురళీకృష్ణ ప్రకటనలో తెలిపారు. సబ్‌జూనియర్ బాల, బాలికల విభాగాల్లో ఎంపిక పోటీలు ఉంటాయన్నారు. ఎంపికైన వారు ఈనెల 18న కాకినాడలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలకు ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. ఆసక్తి, అర్హతగలవారు జనన ధృవీకరణ పత్రం, ఆధార్‌కార్డు, క్రీడాసామగ్రితో హాజరుకావాలన్నారు. వివరాలకు 9553768295 నంబరులో సంప్రదించాలని కోరారు.

10.71 లక్షల ఎకరాల్లో ఈ పంట నమోదు

అనంతపురం అర్బన్, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఈ ఏడాది ఖరీఫ్‌లో ఇప్పటిదాకా 10.71 లక్షల ఎకరాల్లో ఈ పంట నమోదు పూర్తి చేశారు. ఈ ఏడాది ఖరీఫ్‌లో సాగైన పంటతో పాటు బీడుభూములను జియో కోఆర్డినేట్స్ ద్వారా ఈ పంట యాప్‌లో నమోదు చేయాలని నిబంధన విధించారు. 19.10 లక్షల ఎకరాల్లో ఈ పంట నమోదు చేయాల్సి ఉండగా.. 10.71 ఎకరాల్లో పూర్తి చేశారు. ఈనెల 25వతేదీదాకా పంట నమోదుకు గడువు ఉంది. అప్పటిలోగా పూర్తి చేస్తారో..? లేదోనన్న? సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

రేపు జాబ్‌మేళా

అనంతపురం క్లాక్‌టవర్, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): అమరరాజా సంస్థలో ఉద్యోగాల భర్తీకి ఈనెల 16వ తేదీన నగర పరిధి ఉప్పరపల్లి రోడ్డులోని ఆర్డీటీ స్టేడియం ఎదురుగా ఉన్న ఏఎఫ్ ఎకాలజీ సెంటర్‌లో జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు ఎకాలజీ డైరెక్టర్ మల్లారెడ్డి మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఇంటర్, డిగ్రీ చదవిన 20 నుంచి 30 ఏళ్లలోపు వయసు, డ్రైవింగ్ లైసెన్సు కలిగిన నిరుద్యోగ యువతీయువకులు అర్హులన్నారు. ఎంపికైన వారికి తిరుపతిలోని అమరరాజా స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో ఉచిత శిక్షణ, వసతి సదుపాయం కల్పిస్తారన్నారు. శిక్షణ అనంతరం సర్టిఫికెట్‌తోపాటు ఉద్యోగం ఇస్తారన్నారు. ఆసక్తి, అర్హతగల అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఇంటర్వ్యూకు హాజరుకావాలన్నారు. వివరాలకు 9100477371 నంబరులో సంప్రదించాలని కోరారు.

సీడీపీని సద్వినియోగం చేసుకోండి

ప్రోగ్రాం ప్రభుత్వ సలహాదారు విద్యాశంకర్



సదస్సులో మాట్లాడుతున్న విద్యాశంకర్

అనంతపురం అర్బన్, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): జాతీయ ఉద్యానవన బోర్డు ఆధ్వర్యంలో చేపట్టే క్లస్టర్ అభివృద్ధి ప్రోగ్రాం (సీడీపీ)ను ఔత్సాహికులు సద్వినియోగం చేసుకోవాలని ఆ ప్రోగ్రాం ప్రభుత్వ సలహాదారు, రిటైర్డ్ జేడీ విద్యాశంకర్ సూచించారు. మంగళవారం స్థానిక ప్రాంతీయ ఉద్యాన శిక్షణా కేంద్రంలో ప్రోగ్రాం అమలుపై అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యాశంకర్ మాట్లాడుతూ.. జిల్లాలో అరటి, దానిమ్మ, టమోటా, కళింగర, కర్బూజా తదితర పంటల సాగును మరింతగా ప్రోత్సహించేందుకు ప్రభుత్వం సీడీపీని అమలు చేయనుందన్నారు. ఆయా ఉద్యాన పంటల ఉత్పత్తులకు సంబంధించి ప్రాసెసింగ్ యూనిట్లు, కోల్డ్ స్టోరేజ్‌లు ఏర్పాటుతోపాటు ఎగుమతులకు మౌలిక సదుపాయాల కల్పన, విలువ ఆధారిత ఉత్పత్తులను పెంచేందుకు చర్యలు తీసుకుంటుందన్నారు. ఎఫ్‌పీఓలు, పారిశ్రామిక ఔత్సాహికులు, ట్రేడర్లు, రవాణాదారులు, కోఆపరేటివ్ సొసైటీలు, ఎస్‌జీఓలు యూనిట్ల ఏర్పాటుకు ముందుకొస్తే.. నిబంధనల మేరకు మంజూరుకు చర్యలు చేపడతామన్నారను. కార్యక్రమంలో అనంత, శ్రీసత్యసాయి జిల్లాల ఉద్యాన శాఖ అధికారులు ఉమాదేవి, చంద్రశేఖర్, ఏపీఎంఐపీ పీడీ రఘునాథ్‌రెడ్డి, ఉద్యాన ఏడీ దేవానంద్, పరిశ్రమల శాఖ ఏడీ రాజశేఖర్‌రెడ్డి, పండ్లతోటల సంఘం నాయకుడు అనంతరాముడు పాల్గొన్నారు.

డిగ్రీ విద్యార్థి అదృశ్యం



మల్లికార్జున (ఫైల్)

అనంతపురం క్రైం, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): నగరంలోని హౌసింగ్ బోర్డు కాలనీకి చెంది డిగ్రీ విద్యార్థి మల్లికార్జున(20) అదృశ్యమయ్యాడని టూ టౌన్ సీఐ శ్రీకాంత్ యాదవ్ మంగళవారం తెలిపారు. కాలనీకి చెందిన నల్లప్ప కుమారుడు మల్లికార్జున ఆర్ట్స్ కాలేజీలో బీకాం ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడని సీఐ తెలిపారు. ఈ నెల 4వ తేదీ కాలేజీకి వెళుతున్నానని బయటకు వచ్చి, ఇంటికి తిరిగి వెళ్లలేదని అన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

అప్పులకు మహిళా రైతు బలి



లక్ష్మీదేవి (ఫైల్)

గార్లదిన్నె, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): అప్పుల బాధ భరించలేక మండలంలోని పెనకచెర్ల గ్రామానికి చెందిన మహిళా రైతు లక్ష్మీదేవి (65) మంగళవారం ఆత్మహత్య చేసుకుంది. బంధువులు, స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన నరసింహులు, లక్ష్మీదేవి దంపతులు తమకున్న 4.5 ఎకరాల పొలంలో చీనీ చెట్లు సాగుచేసుకుని, కుటుంబాన్ని పోషించుకునేవారు. వారికి ఇద్దరు కుమారులున్నారు. వారు కూడా వ్యవసాయ పనులు చేసుకుంటున్నారు. నాలుగేళ్ల క్రితం బోరుబావుల్లో నీరు ఇంకిపోవడంతో కంటికి రెప్పలా కాపాడుకుంటున్న చీనీచెట్లు ఎండుముఖం పట్టాయి. వాటిని బతికించుకునేందుకు నరసింహులు బోర్లు వేశాడు. సుమారు 10 బోర్లు వేసి, పైపులైన్లు ఏర్పాటు చేసుకున్నారు. అందుకు రూ.15 లక్షలు వెచ్చించాడు. పంట దిగుబడి రాక, వచ్చినా ధర దక్కక నష్టాలే మిగిలాయి. అప్పులు తీర్చే మార్గం కనిపించక మంగళవారం ఇంట్లో ఎవరూలేని సమయంలో లక్ష్మీదేవి(65) ఫ్యాన్‌కు ఉరేసుకుంది. కుమారులు మధ్యాహ్నం ఇంటి తలుపులు తెరిచి చూడగా.. తల్లి ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించింది. అప్పటికే లక్ష్మీదేవి మృతిచెందడంతో బోరున విలపించారు. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి, ఆత్మహత్యకు కారణాలను కుటుంబసభ్యులతో ఆరా తీశారు. మృతదేహాన్ని అనంతపురం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మహమ్మద్ గౌస్ బాషా తెలిపారు.

బైక్‌ను వెనుక నుంచి ఢీకొన్న కారు

రైతు దుర్మరణం

శింగనమల, అక్టోబరు14(ఆంధ్రజ్యోతి): మండలంలోని నాయనపల్లి క్రాస్ వద్ద మంగళవారం మధ్యాహ్నం బైక్‌ను వెనుక నుంచి కారు ఢీకొట్టడంతో రైతు సూర్యనాగశేఖర్(52) దుర్మరణం చెందాడు. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పుట్లూరు మండలం సూర్యపల్లికి చెందిన సూర్యనాగశేఖర్ వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగించేవాడు. ఇతడికి భార్య, కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. వ్యక్తిగత పనిమీద అనంతపురానికి బైక్‌లో బయల్దేరాడు. నాయపల్లి క్రాస్ బ్రిడ్జి దిగే సమయంలో తాడిపత్రి నుంచి వస్తున్న కారు వెనుక నుంచి ఢీకొట్టడంతో సూర్యనాగశేఖర్ అక్కడికక్కడే మృతిచెందాడు. ప్రమాదంపై శింగనమల పోలీసులు కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేస్తున్నారు.

చీనీ టన్ను రూ.15 వేలు

అనంతపురంరూరల్, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): స్థానిక వ్యవసాయ మార్కెట్‌లో మంగళవారం సీజనల్ చీనీకాయలు టన్ను గరిష్ఠంగా రూ.15వేలతో అమ్ముడుపోయినట్లు మార్కెట్ ఎంపిక శ్రేణి కార్యదర్శి, మార్కెటింగ్ శాఖ ఏడీ రాఘవేంద్రకుమార్ తెలిపారు. కనిష్ఠంగా రూ.8వేలు, సరాసరి ధర రూ.10వేలు పలికాయని అన్నారు. మార్కెట్‌కు మొత్తంగా 47టన్నుల చీనీకాయలు వచ్చినట్లు పేర్కొన్నారు.

న్యూస్ బాక్స్

మారెమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు


అలంకరణలో మారెమ్మ, ముత్యాలమ్మ

ధర్మవరం రూరల్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చిగిచెర్ల గ్రామంలో ప్రసిద్ధి గావించిన మారెమ్మ, ముత్యాలమ్మ దేవతల ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. మూల విరాట్లకు ఆలయ పూజారి ఆకుపూజ చేశారు. వేపమండలు, నిమ్మకాయలు, వివిధ రకాల పూలమాలలతో అలంకరించి పూజలు చేశారు. అమ్మవార్లకు గ్రామస్థులు బోనాలు సమర్పించారు. పెద్ద ఎత్తున మహిళ భక్తులు తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు ఆలయ పూజారి తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. రాత్రికి భజన కార్యక్రమం చేపట్టారు.

ఈకేవైసీ చేయించుకోండి: ఎంపీడీఓ

ధర్మవరం రూరల్, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామాలలో జాబ్‌కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఈకేవైసీ చేయించుకోవాలని ఎంపీడీఓ సాయిమనోహర్, ఏపీఓ సుధాకర్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈకేవైసీ చేయించుకుంటేనే పనులకు వెళ్లేందుకు అర్హత ఉంటుందన్నారు. గ్రామాల్లో ఫీల్డ్‌అసిస్టెంట్‌ను సంప్రదించి ఈకేవైసీ చేయించుకోవాలని తెలిపారు.

భవన నిర్మాణ కార్మికుడికి చేయూత


బాధితుడికి ఆర్థిక సాయం అందజేస్తున్న టీడీపీ నాయకులు

ధర్మవరం, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని శివరాం నగర్‌కు చెందిన గౌరి అనే భవన నిర్మాణ కార్మికుడు ఓ ఇంటి నిర్మాణ పనులు చేస్తూ ఇటీవల విద్యుదాఘాతానికి గురై తీవ్రంగా గాయపడ్డాడు. విషయం తెలుసుకున్న చేనేత ప్రముఖులు, టీడీపీ నాయకులు సంధా రాఘవ, జింకా పురుషోత్తం, సాయికృష్ణ, బేల్దారి మురళి, బిల్డర్ శరత్ మంగళవారం గౌరి ఇంటికి వెళ్లి పరామర్శించారు. రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు.

గ్రామాభివృద్ధికి ప్రణాళిక

ముదిగుబ్బ, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): మారుమూల ప్రాంతమైన కొండగట్టుపల్లి పంచాయతీలోని పైపేడు గ్రామ అభివృద్ధి కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు టీడీపీ సీనియర్ నాయకుడు చినగాని నరసింహ యాదవ్ పేర్కొన్నారు. ఆయన మంగళవారం మండల కేంద్రంలో మాట్లాడుతూ.. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు కాన్‌స్టెన్సీ విజన్ యాక్షన్ ప్లాన్ గ్రామాల అభివృద్ధి కమిటీ సభ్యుడు మంజునాథ, పీఐఏ డిప్యూటీ ఇంజనీర్ తిరుమలరెడ్డి మంగళవారం పైపేడు గ్రామాన్ని సందర్శించారు. గ్రామాభివృద్ధికి గ్రామస్థులతో కలిసి ప్రణాళిక ను సిద్ధం చేసి పైస్థాయి అధికారులకు పంపుతున్న ట్లు తెలిపారు. టీడీపీ నాయకులు తలపుల చిన్న శ్రీనివాసులు, బాలు రెడ్డి, ఆంజనేయులు, డీలర్ వెంకటకృష్ణ, చినగాని రామాంజినేయ యాదవ్, కోటేశ్వర, పెద్ద శ్రీనివాసులు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చింత చెట్ల పెంపకానికి చర్యలు: ఎంపీడీఓ


స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

తనకల్లు, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): మండలపరిధిలోని కె. మల్‌రెడ్డి గ్రామ పంచాయతీలోని సుబ్బరాయునిపల్లి వద్ద ఐదెకరాల పంచాయతీ భూమి నిరూపయోగంగా ఉంది. అందులో ఉపాధి హామీ పథకం ద్వారా చింతమొక్కలు పెంచేందుకు కృషి చేస్తున్నట్లు ఎంపీడీఓ రామానాయక్ తెలిపారు. ఆయన మంగళవారం ఆ భూమిని పరిశీలించారు. ఆ భూమిలో చింతతోపు పెంపకం కోసం ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలిపారు. తద్వారా భవిష్యత్తులో గ్రామ పంచాయతీకి ఆదాయం వస్తుందని ఆయన వివరించారు. కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం సిబ్బంది రామాంజినేయులు, పంచాయతీ కార్యదర్శి చంద్రానాయక్, జనజాగృతి ప్రతినిధి శ్రీనాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేకాట ఆడుతున్న ఐదుగురి అరెస్ట్

నంబులపూలకుంట, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): మండలంలోని బత్తినపల్లి సమీప పొలాల్లో పేకాట ఆడుతున్న ఐదుగురిని అరెస్ట్ చేసినట్లు ఎస్సై వలీబాషా తెలిపారు. గ్రామ పరిసర ప్రాంతాల్లోని ముళ్లపొదల్లో చాలా రోజులుగా పేకాట అడుతున్నట్లు తెలిసిందన్నారు. ఆ సమాచారం మేరకు మంగళవారం సిబ్బంది తో కలిసి దాడులు చేయగా ఐదుగురు పట్టు బడ్డారని తెలిపారు. వారి నుంచి రూ.6,005 స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో జమేదారు మహేష్, సిబ్బంది నాగరాజు, మౌలా పాల్గొన్నారు.

బైకు ఢీకొని వృద్ధురాలికి గాయాలు

ధర్మవరం, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని శివానగర్ వద్ద మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వృద్ధురాలు తీవ్రంగా గాయపడినట్లు టూటౌన్ సీఐ రెడ్డప్ప తెలిపారు. సంజయ్‌నగర్‌కు చెందిన సుబ్బమ్మ అనే వృద్ధురాలు శివానగర్ వద్ద రోడ్డు దాటుతుండగా కదిరిగేటు వైపు నుంచి ధర్మవరం పట్టణంలోకి వెళ్లే గుర్తుతెలియని వ్యక్తి ద్విచక్రవాహనంలో వచ్చి ఢీకొన్నాడు. ప్రమాదంలో సుబ్బమ్మ తీవ్రంగా గాయపడింది. ఆమెను స్థానికులు స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా అక్కడ వైద్యులు ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం అనంతపురం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు సీఐ తెలిపారు.

పంటకోత ప్రయోగాలపై శిక్షణ

గాండ్లపెంట, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): స్థానిక వ్యవసాయ కార్యాలయంలో పంటకోత ప్రయోగాలపై వ్యవసాయ శాఖ ఏడీ బాలాజీ నాయక్ మంగళవారం రైతు సేవా కేంద్రం సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏడీ మాట్లాడుతూ... పంటకోత ప్రయోగాల యొక్క ప్రాముఖ్యాన్ని వివరించారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద గ్రామ యూనిట్‌గా కంది పంటను ఎంపిక చేసినట్లు తెలిపారు. దీనికి సంబంధించిన 10/10 మీటర్ల పొలంలో పంట కోత ప్రయోగాలు ఏ విధంగా చేయాలో వివరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి షాబాద్, మండల సహాయ గణాంకాధికారి నరేంద్ర పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో జాప్యం

● తహసీల్దార్ కార్యాలయం చుట్టూ ప్రజల ప్రదక్షిణ
● అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆవేదన



నల్లచెరువు తహసీల్దార్ కార్యాలయం


కార్యాలయంలో వేచివున్న రైతులు

నల్లచెరువు, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ప్రజల సమస్యలు కుప్పలు తెప్పలుగా అపరిష్కృతంగా ఉన్నట్లు ఆరోపణలు విన వస్తున్నాయి. ధ్రువీకరణ పత్రాల వంటి చిన్నపాటి సమస్యలను కూడా నెలల తరబడి అధికారులు పరిష్కరించడం లేదని ప్రజలు వాపోతున్నారు. దీంతో విద్యార్థులు, ప్రజలు, మహిళలు సైతం పదుల సంఖ్యలో ప్రతి రోజూ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు.

హోల్డ్‌లోనే సర్వే నంబర్లు

మండలంలోని 13 పంచాయతీల పరిధిలో సుమారు ఆరు వేల మంది రైతులు ఉన్నారు. మండల వ్యాప్తంగా సుమారు కొన్ని వేల ఎకరాలకు సంబంధించి పాస్‌బుక్ సర్వే నెంబర్లను రీసర్వే పేరుతో అధికారులు హోల్డ్‌లో ఉంచారు. దీంతో రైతులు తా ము బ్యాంకుల్లో తీసుకున్న రుణాన్ని రెన్యువల్ చేసుకునేందుకు, తమ వ్యవసాయ పనులు మానుకొని కార్యాలయం చుట్టూ తిరగాల్సి వస్తోంది.

నిర్లక్ష్యంగా సమాధానాలు

కార్యాలయానికి పలు సమస్యలపై వచ్చే రైతులు, ప్రజలను కనీసం పలకరించి, వారి సమస్యను తెలుసుకునే పరిస్థితిలో కూడా అక్కడి అధికారులు లేరని పలువురు వాపో తున్నారు. అంతేగాకుండా ఇప్పుడు బిజీగా ఉన్నాం... రెండు రోజులు తర్వాత రండి అని నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారని చెబుతున్నారు. దీన్ని అలుసుగా తీసుకున్న కొంతమంది దళారులు రైతుల వద్ద అందినకాటికి నగుదును తీసుకుంటూ, వారి పనులు మాత్రమే చేస్తున్నారనే విమర్శలు వెలువెత్తుతున్నాయి.

అసంతృప్తిలో వీఆర్ఓలు

కార్యాలయంలో విధులు నిర్వహించే కొందరు వీఆర్ఓలు తహసీల్దార్ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తమ లాగిన్ నుంచి ఒక రోజులోనే పంపిన ధ్రువీకరణ పత్రాలను పై అధికారులు వారి లాగిన్‌లలో వారాల తరబడి అప్రూవల్ చేయడం లేదంటున్నారు. దీంతో గ్రామాల్లోకి ప్రజలు తమను నిలదీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హోల్డ్‌లో పెట్టిన 1-బి, అడంగల్ హోల్డ్‌లో నుంచి తొలగించే కీ తహసీల్దార్ తన వద్దే ఉంచుకుని, ఆయన కార్యాలయానికి వచ్చినప్పుడు మాత్రమే దాన్ని ఓపెన్ చేసి ఇవ్వడంతో రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని వీఆర్ఓలు తెలుపుతున్నారు.

భూమి ఒకరిది.. ఆన్‌లైన్‌లో మరొకరి పేరు..

మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో సమస్యలు తారా స్థాయికి చేరాయి. భూమి ఒకరిది అయితే ఆన్‌లైన్‌లో మరొకరి పేరు ఉండటంతో ఘర్షణలు పడి పోలీస్ స్టేషన్‌ల చుట్టూ తిరుగుతున్నారు. అంతేగాకుండా భూమికి సంబంధించి ఆన్‌లైన్‌లో మరొకరి పేరుమీద పాస్ బుక్ ఉండడంతో పలువురు రైతులు బ్యాంక్‌లలో రుణాలు పొందలేక పోతున్నారని, ప్రభుత్వ పథకాలు అర్హులకు అందడం లేదని పలువురు వాపోతున్నా రు. దీనిపై తహసీల్దార్ కార్యాలయం చుట్టూ నెలల తరబడి తరుగుతున్నా సమస్యలు పరిష్కారం కావడం లేదని రైతులు అంటున్నారు. కొన్ని ప్రైవేటు కంపెనీలు కొందరు రైతుల దగ్గర నుంచి తీసుకున్న భూమినే కాకుండా పక్కన ఉన్న రైతుల భూములను కూడా ఆ కంపెనీల పేరిట ఆన్‌లైన్‌లో ఎక్కించుకున్నారని, దీనిపై బాధిత రైతులు ఫిర్యాదు చేసినా అధికారుల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు.

సమస్యలను పరిష్కరిస్తాం : డీటీ

తహసీల్దార్ అందుబాటులో లేకపోవడంతో డిప్యూటీ తహసీల్దార్ రవినాయక్‌ను వివరణ కోరంగా... తమ దృష్టికి వచ్చిన రైతుల సమస్యలను త్వరగా పరిష్కరిస్తామని తెలిపారు. కొన్ని సాంకేతిక సమస్యల వల్ల కొన్ని పనులు పెండింగ్‌లో ఉన్నాయి. వాటిని కూడా వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని డిప్యూటీ తహసీల్దార్ తెలిపారు.

బ్యాంకు సేవలపై వగాహన

ధర్మవరంరూరల్, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): మండలంలోని పోతుల నాగేపల్లిలో యూనియన్ బ్యాంకు, కుణుతూరులో సెంట్రల్‌బ్యాంకు ధర్మవరం సౌజన్యంతో మంగళవారం జన సురక్ష కార్యక్రమంలో భాగంగా సంతృప్తి స్థాయిలో ఆర్థిక సమ్మిళితం అనే అంశంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ఆర్‌బీఐ జనరల్ మేనేజర్ రాజేష్‌కుమార్, యూనియన్‌బ్యాంకు చీఫ్ మేనేజర్ రాము, సెంట్రల్‌బ్యాంకు బ్రాంచ్ మేనేజర్ వేణుగోపాల్, ధర్మవరం సెంట్రల్‌బ్యాంకు స్రవంతి, జిల్లా లీడ్‌బ్యాంకు మేనేజర్ రమణ, బ్రాంచ్‌మేనేజర్ విష్ణు హాజరయ్యారు. కేంద్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించి బ్యాంకుల ద్వారా అందుతున్న సేవలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పోతుల నాగేపల్లి సర్పంచ్ మౌనిక, పంచాయతీ కార్యదర్శి మురళి, ఆయా బ్యాంకుల సిబ్బంది గ్రామప్రజలు, ఖాతాదారులు పాల్గొన్నారు.

ఎస్టీ జాబితాలోకి చేర్చండి

● వాల్మీకి సంఘం నాయకులు

నల్లమాడ, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): వాల్మీకులను ఎస్టీ జాబి తాలో చేర్చాలని వాల్మీకి సంఘం మండల నాయకులు మంగళవా రం ఒక ప్రకటనలో కోరారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నా ఎవరూ పట్టించుకోవడంలేదన్నారు. ఎన్నికల సమయంలో రాజకీయనాయకులు హామీ ఇస్తారు కానీ అమలు చేయడం లేదన్నారు. కూటమి ప్రభుత్వమైనా తమ కష్టాలను గుర్తించి ఎస్టీ జాబితాలో చేర్చాలని వారు డిమాండ్ చేశారు. లేదంటే మండల, నియోజకవర్గ, జిల్లా కేంద్రాల్లో నిరాహార దీక్షలు చేస్తామని హెచ్చరించారు.

రాష్ట్రస్థాయి అవార్డు అందుకున్న విద్యార్థిని


మాజీ ఉప రాష్ట్రపతి నుంచి అవార్డు అందుకుంటున్న దర్శిని

బత్తలపల్లి, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): 'సేవ్ గర్ల్' అనే అంశంపై హైదారాబాద్‌లో ఆదివారం జాన్సన్ పబ్లికేషన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి వక్తృత్వ పోటీల్లో మండలకేంద్రంలోని శ్రీజ్యోతి హైస్కూల్ విద్యార్థిని దర్శిని పాల్గొని ప్రతిభ కనబరచి ప్రథమ బహుమతి సాధించింది. మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యానాయుడు చేతుల మీదిగా ఆ అవార్డు అందుకుంది. విద్యార్థిని దర్శినిని, ఆమె తల్లిదండ్రులను మంగళవారం ధర్మవరంలోని మంత్రి సత్యకుమార్ యాదవ్ కార్యాలయంలో బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జు హరీబాబు సన్మానించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... విలువలు, విధేయత సంస్కారం కలిగిన విద్య నేటి సమాజానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు.

రైతులకు ఆదర్శం గంగమ్మ : హరీశ్ బాబు


మహిళా రైతు గంగమ్మను సన్మానిస్తున్న హరీశ్‌బాబు

బత్తలపల్లి, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): మండలపరిధిలోని రాఘవంపల్లికి చెందిన మహిళా రైతు గంగమ్మను బీజేపీ నియోజకవర్గం ఇన్‌చార్జ్ హరీశ్‌బాబు పేర్కొన్నారు. ఇటీవల డిల్లీలో జరిగిన ప్రధాని ధన్‌ధాన్య యోజన, సహజ వ్యవసాయ ధ్రువపత్రం పంపిణీ కార్యక్రమంలో ప్రధాన మంత్రి నరేంద్ర చేతుల మీదుగా మహిళా రైతు గంగమ్మ ప్రశంసాపత్రం అందుకున్నారు. మంత్రి సత్యకుమార్ మంగళవారం హరీశ్ బాబు ద్వారా ఆమెతో ఫోన్‌లో మాట్లాడి అభినందించారు. అనంతరం హరీశ్‌బాబు గంగమ్మను సన్మానించారు. కార్యక్రమంలో వీరనారప్ప, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

● ధర్మవరం: ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యమని బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీశ్‌బాబు పేర్కొన్నారు. ఆయన మంగళవారం స్థానిక లోని కోటలో పర్యటించారు. వార్డు ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగితెలుసుకున్నారు. మురుగు కాల్వలను సకాలంలో శుభ్రం చేయకపోవడంతో మురుగునీరు నిలిచి దుర్వాసన వస్తోందని, వీధి దీపాలు వెలగడం లేదని స్థానికులు తెలిపారు. ఆయన సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని కోరారు. అలాగే అవసర మున్నచోట రోడ్ల మరమ్మతులకు, కొత్తరోడ్లు వేయడానికి మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలని మున్సిపల్ ఇంజనీర్ అధికారులకు తెలిపారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్యామ్సన్ తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు కార్మికులను రెగ్యులరైజ్ చేయాలి

● సీఐటీయూ నాయకుల డిమాండ్

పుట్టపర్తి రూరల్, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): విద్యుత్ కాంట్రాక్టు కార్మికులను విలీనం చేసి రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈఎస్ వెంక టేశు డిమాండ్‌చేశారు. సమస్యల పరిష్కారం కోసం ఈనెల 15న ప్రారంభమయ్యే విద్యుత్‌కార్మికుల సమ్మెను విజయవం తం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఆయన మంగళవారం సీఐటీయూ స్థానిక కార్యాలయంలో మాట్లాడుతూ... జేఎల్ఎం గ్రేడ్-2 ఉద్యోగు లకు సర్వీసు రూల్స్ వర్తింపచేసి ప్రమోషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలను విడుదల చేయాలని, పాతపెన్షన్ విధానం అమలుచేయాలని కోరారు. విద్యుత్‌సంస్థలో సమానపనికి సమానవేతనం, 22వ పీఆర్సీ ఆరియర్స్ చెల్లింపు, ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి వైద్య సౌకర్యాలు, ఇన్సూరెన్సు, రిటైర్మెంట్ లాభాలు కల్పించాలన్నారు. జెన్కో, ట్రాన్స్‌కో డిస్కం ప్రవేటీకరణ నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు.

రెండు గ్రానైట్ లారీల సీజ్



సీజ్ అయిన లారీలు

మడకశిర టౌన్, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): మండల సమీపంలోని కర్ణాటక ప్రాంతానికి రెండు గ్రానైట్ లారీలు సోమవారం రాత్రి తరలివెళుతున్న సమయంలో విజిలెన్స్ అధికారులు పట్టుకొని సీజ్ చేసినట్లు స్థానిక పోలీసులు తెలిపారు. వివరాలు తెలియవని, విజిలెన్స్ అధికారులు వాహనాలను సీజ్ చేసి పోలీ్సస్టేషన్ వద్ద ఉంచి వెళ్లినట్లు వివరించారు. ఎలాంటి అనుమతులు లేకుండా కదిరేపల్లి మీదుగా కర్ణాటక ప్రాంతానికి గ్రానైట్ లారీలు వెళుతున్నట్లు తెలిపారు. ఎలాంటి రికార్డులు లేకపోవడంతో సీజ్ చేసి పోలీస్‌స్టేషన్ వద్ద ఉంచడం జరిగిందన్నారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి

హిందూపురం, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఆర్టీసీ బస్టాండు వద్ద మంగళవారం సాయంత్రం గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందాడు. బస్టాండు సమీపంలో పడి ఉండగా పోలీసులకు సమాచారం ఇచ్చారు. వారు పరిశీలించి మృతిచెందినట్లు నిర్ధారించారు. అయితే మృతిచెందిన వ్యక్తి ఎవరనేది గుర్తించ లేదు. మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురిగదిలో భద్రపరిచారు. ఎవరైనా గుర్తిస్తే వన్‌టౌన్ పోలీసులకు సమాచారం అందివ్వాలన్నారు.

సమయపాలన లేని పాఠశాల


మధ్యాహ్నానికే పాఠశాలకు వేసిన తాళం

బత్తలపల్లి, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): తన రూటే సెపరేటు అన్నట్లు సాగుతోంది ఆ పాఠశాల పరిస్థితి. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలన్నీ ఉదయం 8.30 నుంచి మధ్యాహ్నం 3.30 గంటల వరకు కొనసాగుతుంటే, సంగాల గ్రామంలోని ప్రాథమిక పాఠశాల మాత్రం మధ్యాహ్నం ఒంటి గంట లోపలే మూతపడుతోంది. మండలంలోని సంగాల గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి వరకు ఐదుగురు విద్యార్థులు ఉన్నారు. వీరిలో ఒకటో తరగతిలో ఒక బాలుడు, ఇద్దరు బాలికలు, నాలుగో తరగతి ఒక బాలుడు. ఐదో తరగతిలో ఒక బాలుడు ఉన్నారు. ఒక ఉపాధ్యాయుడు ఉన్నారు. ఆ ఉపాధ్యాయుడు ప్రతి రోజూ మధ్యాహ్నం ఒంటిగంటలోపే పాఠశాలకు తాళం వేసి వెళుతున్నాడని గ్రామస్థులు వాపోతున్నారు. ఆయన మంగళవారం కూడా మధ్యాహ్నం ఒంటి గంటకే పిల్లలను ఇళ్లకు పంపి పాఠశాలకు తాళం వేసి వెళ్లి పోయాడు. ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ విద్యకు దీటుగా వసతులు కల్పించి, వేలకు వేలు జీతాలు ఇస్తున్నా పలువురు ఉపాధ్యాయులు ప్రభుత్వ లక్ష్యాన్ని నీరుగారుస్తున్నారని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ విద్యార్థుల పట్ల వారు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఎప్పుడు వస్తారో ఎప్పుడు పోతారో తెలియదని గ్రామస్థులు తెలిపారు. ఈ విషయంపై ఎంఈఓ చాముండేశ్వరిని వివరణ కోరగా... సంగాల ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు మంగళవారం లీవ్ పెట్టలేదన్నారు. తన అనుమతి కూడా తీసుకోలేదని తెలిపారు.

ప్రభుత్వ పథకాలన్నీ అందిస్తున్నాం

● యూనియన్ బ్యాంక్ బ్రాంచి మేనేజర్ శ్రీనివాసరెడ్డి



ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

తనకల్లు, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): అన్ని రకాల ప్రభుత్వ పథకాలన్నిటినీ (సబ్సిడీ రుణాలను) అర్హులకు అందజేస్తున్నామని మండలకేంద్రంలోని యూనియన్ బ్యాంక్ బ్రాంచి మేనేజర్ శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఆయన ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ బ్యాంకులో ప్రభుత్వ పథకాల అమలుపై పలు విషయాలను వెల్లడించారు.

ప్రశ్న: మీ బ్యాంకులో ఎన్ని పంట రుణాలు రెన్యువల్ చేశారు ?

జవాబు : బ్యాంక్‌లో 900 పంట రుణాలు ఉన్నాయి, ఇందులో 550 రుణాలను ఇప్పటి వరకు రెన్యువల్ చేశాం. మా బ్యాంక్‌లో పంట రుణాలు తీసుకుని సకాలంలో రెన్యువల్ చేసుకున్న రైతులకు రూ. 0. 81 పైసల వడ్డీతో అత్యధికంగా రూ. 50వేల ను రుణంగా అందిస్తున్నాం. అర్హత ఉన్నవారికి రుణాలు అందిస్తాం. వాటని 10 కంతులలో తిరిగి చెల్లించాల్సి ఉంటుంది.

ప్రశ్న : ప్రభుత్వ సబ్సిడీ రుణాలను అర్హులకు అందిస్తున్నారా..?

జవాబు: అన్ని రకాల ప్రభుత్వ రుణాలను(సబ్సిడీ) అర్హులైన వారికి అందజేస్తున్నాం. రెండు నెలలుగా కేంద్ర ప్రభుత్వం ఎన్ఎల్ఎం (నేషనల్ లైవ్ స్టాక్ మిషన్) పథకాన్ని అమలు చేయడం లేదు. కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న ముద్ర రుణాలను తమ బ్యాంక్‌లో ఖాతాలు ఉండి వ్యాపారాలు నిర్వహిస్తున్న అర్హులైన వారందరికీ అందిసున్నాం.

శాస్త్రీయ దృక్పథం పెంచేందుకు చెకుముకి

● జేవీవీ జిల్లా అధ్యక్షుడు


పోస్టర్లు విడుదల చేస్తున్న జేవీవీ నాయకులు

కదిరి అర్బన్, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం పట్ల అభిరుచి పెంచేందుకు, పోటీ పరీక్షలను పరిచయం చేసేందుకు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించే చెకుముకి పరీక్షలు దోహదం చేస్తాయని జేవీవీ జిల్లా అధ్యక్షుడు నరసారెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఎన్జీఓ హోంలో మంగళవారం చెకుముకి పరీక్షల పోస్టర్లను విడుదల చేశారు. ఈ నెల 18న పాఠశాల స్థాయి, నవంబర్ 1న మండలస్థాయి, డిసెంబరు 12 నుంచి 14 వరకు రాష్ట్ర స్థాయి పరీక్షలు జరుగుతాయని తెలిపారు. అన్ని రకాల యాజమాన్యాలకు చెందిన ఉన్నత పాఠశాలల 8,9,10 తరగతుల విద్యార్థులు అర్హులన్నారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు చెకుముకి పరీక్షల నిర్వహణలో సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి తనూజ్, జన విజ్ఞాన వేదిక సభ్యులు మహేందర్ రెడ్డి, శివారెడ్డి, వీరాస్వామి, రమేష్, వేణుగోపాల్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు వెంకటాచలం, గౌస్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

బ్లాక్ ప్లాంటేషన్ పనుల పరిశీలన


మామిడి మొక్క నాటుతున్న ఏపీడీ శకుంతల

నల్లచెరువు, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని ఓరువాయి గ్రామ పంచాయతీ కుమ్మరవాండ్లపల్లి ఆంజనేయస్వామి ఆలయ భూముల్లో బ్లాక్ ప్లాంటేషన్‌లో భాగంగా 110 మామిడి, టెంకాయ, అల్లినేరేడు మొక్కలను నాటే కార్యక్రమం నిర్వహించారు. ఏపీడీ శకుంతల మంగళవారం కార్యక్రమాన్ని పరిశీలించి, మొక్కలు నాటారు. జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా రైతులు పండ్ల మొక్కల పెంపకం పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీఓ మంజునాథ్, ఈసీ సుబ్బారెడ్డి, టి. రమేష్, టీడీపీ నాయకులు దేవేంద్రగౌడ్, సతీష్‌నాయుడు, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జీఎస్టీ 2.0పై అవగాహన ర్యాలీ



కొక్కంటి క్రాస్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

తనకల్లు, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): జీఎస్టీ-2.0పై మండలంలోని కొక్కంటిక్రాస్, బాలసముద్రం గ్రామాల్లో మంగళవారం ఎంపీడీఓ రామానాయక్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ... జీఎస్టీ తగ్గించడం వల్ల వివిధ వస్తువుల ధరలు తగ్గాయని, సామాన్య ప్రజల కొనుగోలు శక్తి పెరిగిందన్నారు. కార్యక్రమంలో ఆయనతో పా టు టీడీపీ నాయకులు సోంపాళెం నాగబూషణ, పీజీ మల్లికార్జున, గ్రామస్థులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రెజ్లింగ్‌లో పీసీఎంఆర్ విద్యార్థుల ప్రతిభ


ఎంపికైన విద్యార్థులతో చైర్మన్, ఉపాధ్యాయులు

ధర్మవరం, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): రెజ్లింగ్ రాష్ట్ర స్థాయి పోటీలకు పట్టణంలోని రూపారాజా పీసీఎంఆర్ పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు ఆ పాఠశాల చైర్మన్ హర్షవర్ధన్ తెలిపారు. అనంతపురంలోని ఆర్డీటీ ఇండోర్ స్టేడియంలో ఈ నెల 10వ తేదీన 69వ స్కూల్ గేమ్స్‌లో భాగంగా రెజ్లింగ్ జిల్లా స్థాయి పోటీలు నిర్వహించారు. వాటిలో రూపారాజా పీసీఎం ఆర్ పాఠశాలకు చెందిన విద్యార్థులు అండర్-14 విభాగంలో జి. యశ్వంత్, అండర్-17 విభాగంలో అరుణ్, వశీకర్ రాణించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని ఆయన తెలిపారు. వారిని చైర్మన్ హర్షవర్ధన్, డైరెక్టర్లు రూపారాజా కృష్ణ, జగదీశ్, కరస్పాండెంట్ నాగమోహన్ రెడ్డి, ప్రిన్సిపాల్ నరేశ్‌కుమార్‌రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం మంగళవారం అభినందించారు.

రెండు గ్రానైట్ లారీల సీజ్



సీజ్ అయిన లారీలు

మడకశిర టౌన్, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): మండల సమీపంలోని కర్ణాటక ప్రాంతానికి రెండు గ్రానైట్ లారీలు సోమవారం రాత్రి తరలివెళుతున్న సమయంలో విజిలెన్స్ అధికారులు పట్టుకొని సీజ్ చేసినట్లు స్థానిక పోలీసులు తెలిపారు. వివరాలు తెలియవని, విజిలెన్స్ అధికారులు వాహనాలను సీజ్ చేసి పోలీస్‌స్టేషన్ వద్ద ఉంచి వెళ్లినట్లు వివరించారు. ఎలాంటి అనుమతులు లేకుండా కదిరేపల్లి మీదుగా కర్ణాటక ప్రాంతానికి గ్రానైట్ లారీలు వెళుతున్నట్లు తెలిపారు. ఎలాంటి రికార్డులు లేకపోవడంతో సీజ్ చేసి పోలీస్‌స్టేషన్ వద్ద ఉంచడం జరిగిందన్నారు.

లే అవుట్ల పరిశీలన



లబ్ధిదారులతో మాట్లాడుతున్న పీడీ

పరిగి, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని కొడిగెనహళ్లి గ్రామంలో గతంలో శాసనకోట రహదారి సమీపంలో దాదాపు నాలుగు ఎకరాలతో 300సైట్లను ఏర్పాటుచేశారు. అయితే ఇప్పటిదాకా ప్రభుత్వ ఇళ్ల నిర్మాణం కాలేదు. దీంతో పీడీ వెంకటనారాయణ మంగళవారం ఆ స్థలానికి చేరుకుని లబ్ధిదారులతో మాట్లాడారు. ఇంటి నిర్మాణం పూర్తయినవారు ఈనెల 18న గృహప్రవేశాలు చేయాలని, పూర్తికానివారు వెంటనే పూర్తిచేసుకుంటే బిల్లులు మంజూరవుతాయని అన్నారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ సునీత, మండల కన్వీనర్ గోవిందరెడ్డి, సోమప్ప, యుజీ వెంకటేశ్, సంజీవరాయప్ప, భూషణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి రూ.10 లక్షల విరాళం



నగదును ఆలయ కమిటీ సభ్యులకు అందజేస్తున్న చంద్ర

సోమందేపల్లి, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): మండలంలోని బూదిలి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న వాల్మీకి ఆలయ నిర్మాణానికి పాలసముద్రం సింగిల్ విండో అధ్యక్షులు చంద్ర రూ.10లక్షలు వితరణ చేశారు. ఆలయ కమిటీ సభ్యులు ఆంజనేయులు ఆయనను అభినందించారు. కార్యక్రమంలో సింగిల్ విండో ఛైర్మన్ రమణ, ఎస్సీఎస్టీ జిల్లా మానిటరింగ్ సభ్యులు దేవరకొండ ఉమాశంకర్, మాజీ సర్పంచ్ నరేష్, నరసింహప్ప, రంగప్ప పాల్గొన్నారు.

22 నుంచి మండలస్థాయి పోటీలు

గోరంట్ల, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఈనెల 22 నుంచి రెండురోజుల పాటు మండలస్థాయి పోటీలు నిర్వహిస్తున్నట్లు హెచ్ఎం ఈశ్వర ప్రసాద్ తెలిపారు. మండలంలోని వ్యాయామ ఉపాధ్యాయులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. అండర్ 14, 17 విభాగంలో బాలికలకు ఈనెల 22న, బాలుర విభాగానికి సంబంధించి 23న పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, చెస్, బ్యాడ్మింటన్, అథ్లెటిక్స్‌లో పోటీలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో పీడీలు రామమోహన్ రెడ్డి, రామచంద్రా నాయక్, రవి నాయక్, మనోహర్, జయచంద్ర, రేఖ, అంబిక, అజీమ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

1న తిరుమలకు పాదయాత్ర

మడకశిరటౌన్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని కోట లక్ష్మీవెంకటేశ్వరస్వామి దేవాలయం ఆవరణం నుంచి తిరుమల తిరుపతికి పాదయాత్రగా నవంబరు 1వతేదీన బయలుదేరి వెళ్లనున్నట్లు పాదయాత్ర బృందం ఆర్గనైజర్ సతీష్‌బాబు, చిక్కణ్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి ఏడాది కార్తీకమాసం శుక్లపక్షం ఏకాదశి రోజున కలియుగ ప్రత్యక్ష దైవమైన వెంకటేశ్వరస్వామి దర్శనానికి కాలినడకన వెళ్తున్నట్లు పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాదయాత్రలో పాల్గొని ఏడుకొండల స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

వ్యవసాయశాఖ అధికారి వీరనరేష్

గుడిబండ, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): ఖరీఫ్ సీజన్‌లో పంట సాగుచేసిన రైతులు ఈనెల 20వ తేదీలోగా ఈక్రాప్ నమోదు చేయాలని వ్యవసాయాధికారి వీరనరేష్ రైతు సేవా కేంద్రం సిబ్బందికి సూచించారు. మంగళవారం గుడిబండ రైతు సేవా కేంద్రంలో సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025 ఖరీఫ్ సీజన్‌లో రైతులు సాగుచేసిన పంటలకు ఈ క్రాప్ నమోదు తప్పనిసరిగా చేయాలని సూచించారు. రైతుసేవా కేంద్రం సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండలంలో రైతుసాగుచేసిన వేరుశనగ, రాగి, తదితర పంటలకు పంటకోత ప్రయోగాలు పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఏఎస్ఓ భార్గవి, రైతు సేవా కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు

రొళ్ల, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలను బీజేపీ రాష్ట్ర మోర్చ కార్యవర్గ సభ్యుడు ముద్దరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం మండల పరిధిలోని ఎమ్.రాయాపురం గ్రామంలో ఉత్సవాలు జరిగాయి. విద్యారంగంలో ఏబీవీపీ, ధార్మిక రంగంలో విశ్వ హిందూపరిషత్, ఉపాధ్యాయరంగంలో ఏయుపీఎస్, రాజకీయం రంగంలో బీజేపీ తదితర సంస్థలు సంఘ్ ప్రేరణతో దేశసేవలో భాగమవుతున్నాయన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు బద్రీనాయక్, బీజేపీ సీనియర్‌నాయకుడు పట్టాభిరామ్ తదితరులు పాల్గొన్నారు.

భోజనం నాణ్యత పరిశీలన

గోరంట్ల, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బూదిలి ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం నాణ్యత ప్రమాణాలను ఏడీ వినయ్‌మోహన్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనంపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.



భోజన నాణ్యతను పరిశీలిస్తున్న అధికారి

అందరికీ న్యాయం జరిగేలా చూస్తాం

టీడీపీ నాయకులు



రైతులతో మాట్లాడుతున్న సురేంద్ర

హిందూపురం, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): పరిశ్రమల కోసం సేకరించే భూములకు సంబంధించి రైతులకు న్యాయం జరిగేలా చూస్తామని ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి సురేంద్ర, టీడీపీ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం హిందూపురం మండలంలోని చలివెందులలో రైతులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూములు కోల్పోయిన రైతుల కుటుంబాలకు చెందినవారికి ఉద్యోగాలు ఇప్పించే విధంగా చూస్తామని, ధర విషయంలో కూడా ఉన్నతాధికారులకు మంచి ధర ఇవ్వాలని కోరతామన్నారు. అవసరమైతే ప్రభుత్వంతో చర్చించే విధంగా ఎమ్మెల్యే బాలకృష్ణ దృష్టికి తీసుకెళ్తామన్నారు. అయితే వైసీపీ నాయకులు చెప్పిన మాట నమ్మి భవిష్యత్తుతరాలను అంధకారం కాకుండా చూడాలన్నారు. వైసీపీ హయాంలో ఇదే ప్రాంతంలో ఎకరాకు రూ.5లక్షలు ఇస్తామని మాటిచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. అప్పట్లో వారు పంపిన మ్యాప్ గురించి రైతులకు వివరించారు. అనంతరం రైతులు మాట్లాడుతూ భూములు ఇవ్వడానికి సుముఖంగానే ఉన్నామని, అయితే ధర విషయంలో ఆలోచిస్తున్నామని, ఎమ్మెల్యే న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డ్ ఛైర్మన్ అశ్వర్థనారాయణరెడ్డి, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ ఆనంద్, టీడీపీ మండల కన్వీనర్ రాము, మాజీ సర్పంచ్ చిన్నారెడ్డి, శివశంకర్‌రెడ్డి, అంజినరెడ్డి, వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆస్పత్రి సిబ్బందిపై విజిలెన్స్ విచారణ



వైద్యులను విచారిస్తున్న విజిలెన్స్ బృందం

గోరంట్ల, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఇటీవల జరిగిన పరిణామాలపై విజిలెన్స్ అధికారుల బృందం మంగళవారం విచారణ జరిపారు. గత కొంతకాలంగా శానిటేషన్ సిబ్బంది, స్టాఫ్, డాక్టర్లకు మధ్య సమన్వయం కొరవడడంతో ఆత్మహత్యాయత్నాలు చేసుకునే వరకు వెళ్లింది. కొన్ని నెలల క్రితం శానిటేషన్ వర్కర్ లక్ష్మి అధికమోతాదులో మాత్రలు మింగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన విషయం విదితమే. అంతేకాకుండా ఇటీవల చోటు చేసుకుంటున్న వివిధ పరిణామాలపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు అందడంతో విచారణకు ఆదేశించినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో విజిలెన్స్ అధికారి రఫిక్ బాష, డాక్టర్ సుజాత, ఏఓ ఓబులేసు బృందం గోరంట్ల సీహెచ్‌సీలో పూర్తిస్థాయి విచారణ జరిపారు. విచారణ సందర్భంగా అన్ని విభాగాల సిబ్బందితో చర్చించి లిఖిత పూర్వకంగా సమాధానాలు స్వీకరించారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ ఆప్తాబ్, డాక్టర్ ఉషా, తేజస్విని, వేణుగోపాల్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుధ్యంపై ర్యాలీ



ర్యాలీలో పాల్గొన్న అధికారులు, సిబ్బంది

హిందూపురం, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీఓ ఆనంద్‌ప్రసాద్, సర్పంచ్ రత్నమ్మ అన్నారు. మంగళవారం హిందూపురం మండలంలోని తూమకుంటలో పారిశుధ్యంపై ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఒక్కరూ వారి ఇళ్లవద్ద పరిశుభ్రత పాటించి సమాజాభివృద్ధికి దోహదపడాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ శివకుమార్, పంచాయతీ కార్యదర్శి కెంచరాయప్ప, ఆర్‌డబ్ల్యుఎస్ హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు.


సీనియర్ న్యాయవాది మృతి



నాగభూషణం (ఫైల్)

హిందూపురం, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది నాగభూషణరావు(73) అనారోగ్యంతో మృతిచెందాడు. కొంతకాలంగా అనారోగ్యంతో బెంగళూరులోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతిచెందాడు. మృతదేహాన్ని మంగళవారం బైపాస్ రోడ్డులోని నివాసానికి తీసుకురాగా న్యాయమూర్తులు, న్యాయవాదులు నివాళులు అర్పించారు. కోర్టు ఆవరణంలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు జిల్లా న్యాయాధికారి కంపల్లె శైలజ, సీనియర్ సివిల్ న్యాయాధికారి వెంకటేశ్వర్లునాయక్, జూనియర్ సివిల్‌న్యాయాధికారులు అశోక్‌కుమార్, లలితలక్ష్మీహారిక, ప్రత్యేక న్యాయమూర్తి రమణయ్యలు, నాగభూషణరావు తదితరులు నాగభూషణరావు మృతిపట్ల సంతాపం వ్యక్తం చేశారు.

జీఎస్టీ తగ్గింపుతో ప్రతి ఇంటికీ లబ్ధి



గోరంట్లలో ప్రచారం చేస్తున్న నాయకులు, అధికారులు

రొద్దం, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): జీఎస్టీ తగ్గింపుతో ప్రతి ఇంటికి లబ్ధిచేకూరుతోందని మాజీ జడ్పీటీసీ చిన్నప్పయ్య, వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని ఆర్.లోచర్ల గ్రామంలో సూపర్‌జీఎస్‌టీ సూపర్‌సేవింగ్స్‌పై ఇంటింటికి వెళ్లి వారు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు చంద్రమౌళి, కన్వీనర్ నరహరి, లోచర్ల మురళి, వేమన్న, అశ్వర్థ నారాయణ, స్కూల్ కమిటీ చైర్మన్ రామాంజినేయులు, పంచాయతీ కార్యదర్శులు జ్యోతి, సాహిత్య పాల్గొన్నారు.

గోరంట్ల, (ఆంధ్రజ్యోతి): పట్టణంలో టీడీపీ నాయకులు, సచివాలయ సిబ్బంది కలిసి సూపర్ జీఎస్టీ-సూపర్ తగ్గింపు కార్యక్రమం నిర్వహించారు. గోరంట్లలోని ప్రధాన వీధిలో దుకాణాల వద్దకు వెళ్లి యజమానులతో ప్రభుత్వం తగ్గించిన జీఎస్టీ గురించి వివరించారు. ఇందుకు సంబంధించిన కరపత్రాలను పంచిపెట్టారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కమలాబాయి, టీడీపీ నాయకులు కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, నిమ్మల విద్యాధరణి, నాగే నాయక్, ఉత్తమరెడ్డి, ఉమర్ ఖాన్, జయరాం తదితరులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి



మృతిచెందిన వ్యక్తి

హిందూపురం, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఆర్టీసీ బస్టాండు వద్ద మంగళవారం సాయంత్రం గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. బస్టాండు సమీపంలో పడి ఉండగా పోలీసులకు సమాచారం ఇచ్చారు. వారు పరిశీలించి మృతిచెందినట్లు నిర్ధారించారు. అయితే మృతిచెందిన వ్యక్తి ఎవరనేది గుర్తించలేదు. మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురి గదిలో భద్రపరిచారు. ఎవరైనా గుర్తిస్తే వన్‌టౌన్ పోలీసులకు సమాచారం అందివ్వాలన్నారు.

గ్రంథాలయ కమిటీ ఎంపిక



నూతన కమిటీ

గోరంట్ల, అక్టోబరు 14, (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని లైబ్రరీలో గ్రంథాలయ నూతన కమిటీని మంగళవారం ఎంపికచేసినట్లు గ్రంథాలయ అధికారి శ్రీధర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గౌరవాధ్యక్షులుగా రామలింగారెడ్డి, జీఎం సురేష్, శ్రీరాములు, అధ్యక్షులుగా శ్రీదేవి, కార్యదర్శిగా శ్రీనివాస్ గుప్తా, సంయుక్త కార్యదర్శిగా రమేష్‌బాబు, కోశాధికారిగా మురళీకృష్ణారెడ్డి, గౌరవ సలహాదారుగా జయచంద్రారెడ్డి, కమిటీ కన్వీనర్‌గా శ్రీధర్, సభ్యులుగా బాషు సాహెబ్, బాబయ్య, వెంకటరమణప్ప, లక్ష్మీదేవి, వెంకటరామప్ప ఎంపికయ్యారన్నారు.

మద్యం దుకాణాల తనిఖీ



మద్యం షాపులో నమూనాలు సేకరిస్తున్న ఎక్సైజ్ సీఐ

హిందూపురం, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): మొలకల చెరువులో వెలుగుచూసిన నకిలీ మద్యం కేసు నేపథ్యంలో ఎక్సైజ్ అధికారులు అలర్ట్ అయ్యారు. దీంతో స్థానిక ఎక్సైజ్ సీఐ లక్ష్మీదుర్గయ్య, సిబ్బంది తరచూ మద్యం దుకాణాలు, కల్లుదుకాణాలను తనిఖీలు చేస్తున్నారు. మంగళవారం పట్టణంలోని మద్యం దుకాణాలు, బార్లు తనిఖీ చేశారు. అదేవిధంగా చిలమత్తూరు మండలం మరుసలపల్లి క్రాస్‌వద్ద కర్ణాటక నుంచి అక్రమంగా మద్యం తరలిస్తుండగా అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేశారు. అదేవిధంగా కోడూరుతోపువద్ద ఓ వ్యక్తి 10లీటర్ల కల్లు లైసెన్స్ లేకుండా అమ్ముతుండగా కేసు నమోదుచేసినట్లు సీఐ తెలిపారు. కల్లుదుకాణాలు, మద్యం దుకాణాల్లో స్యాంపుల్స్ సేకరించి ల్యాబ్‌కు పంపుతామన్నారు. ఎవరైనా కల్తీచేస్తే పీడీయాక్ట్ కేసు నమోదుచేస్తామన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



క్షీరాభిషేకం చేస్తున్న యానిమేటర్లు, నాయకులు

అమరాపురం, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని మండల సమాఖ్య కార్యాలయం ఆవరణంలో యానిమేటర్లు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ చిత్రపటాలకు మంగళవారం క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల కన్వీనర్ కృష్ణమూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా యానిమేటర్ల సంఘం నాయకులు మాట్లాడుతూ మూడేళ్లకాలపరిమితి జీఓ రద్దుచేయడంతోపాటు సమస్యల పరిష్కారానికి కృషి చేయడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, మాజీ జడ్పీటీసీ నరసింహమూర్తి, ఎస్సీసెల్ నియోజకవర్గ అధ్యక్షుడు జయకుమార్, మండల క్లస్టర్ కోకన్వీనర్ చెన్నప్ప, మండల యానిమేటర్ల సంఘం యూనియన్ అధ్యక్షురాలు పద్మ, ఉపాధ్యక్షులు నాగరాజు, కార్యదర్శి గౌరమ్మ తదితరులు పాల్గొన్నారు.

పేకాట ఆడుతున్న ఐదుగురి అరెస్ట్

నంబులపూలకుంట, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): మండలంలో ని బత్తినపల్లి సమీప పొలాల్లో పేకాట ఆడుతున్న ఐదుగురిని అ రెస్ట్ చేసినట్లు ఎస్సై వలీబాషా తెలిపారు. గ్రామ పరిసర ప్రాంతా ల్లోని ముళ్లపొదల్లో చాలా రోజులుగా పేకాట ఆడుతున్నట్లు తెలిసిందన్నారు. ఆ సమాచారం మేరకు మంగళవారం సిబ్బంది తో కలిసి దాడులు చేయగా ఐదుగురు పట్టు బడ్డారని తెలిపారు. వారి నుంచి రూ.6,005 స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

కొల్హాపురి మహాలక్ష్మికి జ్యోతుల ఉత్సవం



ప్రత్యేక అలంకరణలో అమ్మవారు

రొళ్ల, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని గుట్టగురికి గ్రామంలో మంగళవారం రత్నగిరి కొల్హాపురి మహాలక్ష్మి అమ్మవారికి జ్యోతుల ఉత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని గ్రామస్థులు ఊరేగించారు. గ్రామానికి చెందిన మహిళలు జ్యోతులను మోశారు. అనంతరం మొక్కులు తీర్చుకున్నారు. తీర్థ ప్రసాదాల వినియోగం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సింగిల్‌విండో అధ్యక్షులు దాసిరెడ్డి, మండల కన్వీనర్ ఈరన్న, వక్కళిగ సాధికార కన్వీనర్ రామక్రిష్ణ, భరత్, హేమంత్‌కుమార్, టీడీపీ బీసీసెల్ మండల అధ్యక్షులు నాగరాజు, నాయకులు యోగానంద్, వెంకటరెడ్డి, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

గుడిబండ: మండలంలోని కెఎన్‌పల్లి గ్రామంలో గ్రామస్థుల ఆధ్వర్యంలో ఘనంగా కొల్హాపురి మహాలక్ష్మి అమ్మవారి ఉత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక పూలతో అలంకరించి విశేష పూజా కార్యక్రమాలు చేశారు. మహిళలు హారతులు మోసి మొక్కుబడులు తీర్చుకున్నారు. ఉత్సవ కార్యక్రమంలో అనేక మంది భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

పంచాయతీ స్థలం సర్వే



పంచాయతీ స్థలాన్ని కొలతలు వేస్తున్న సర్వేయర్

రొద్దం, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని సింగిల్‌విండో కార్యాలయం వెనుకభాగంలోని పంచాయతీ స్థలాన్ని సర్వేయర్లు మంగళవారం కొలతలు వేశారు. పంచాయతీ స్థలం ఆక్రమణకు గురైందని తెలియటంతో సర్వే చేశారు. ఆరు సెంట్ల పంచాయతీ స్థలం ఆక్రమణకు గురైనట్లు తేల్చారు. మంత్రి దృష్టికి తీసుకెళ్లి అభివృద్ధి కార్యక్రమాలకు ఆ స్థలం వినియోగం అయ్యేలా చర్యలు తీసుకుంటామని టీడీపీ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో సర్వేయర్ సురేష్, సింగిల్‌విండో అధ్యక్షులు వీరాంజనేయులు, నాయకులు సిద్దన్న, రామక్రిష్ణ, వాల్మీకి చంద్రశేఖర్, మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

తెగని కోనేరు స్థల వివాదం



కోనేటి స్థలంలో మొద్దులు

సోమందేపల్లి, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గుడిపల్లి సజ్జగుంట రంగనాథస్వామి ఆలయ కోనేరు స్థలం వివాదం రాజుకుంటూనే ఉంది. గతంలో పలుమార్లు స్థానిక ప్రజాప్రతినిధి బంధువులు కోనేరు స్థలంలో 11సెంట్ల స్థలం ఆక్రమణకు పాల్పడినప్పుడు దేవదాయశాఖ ఈఓ ఈశ్వర్‌రెడ్డి కలగజేసుకుని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. ఎవరైనా ఆలయ స్థలంలో ఆక్రమణలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అయితే తాజాగా అదేస్థలంలో ప్రజాప్రతినిధి బంధువులు కట్టెల మొద్దులు వేయడంతో స్థానికులు అడ్డుకున్నట్లు ఎస్‌ఐ రమేష్ తెలిపారు. ఆ స్థలం తమదంటూ పేర్కొని పోలీసులను ఆశ్రయించినట్లు తెలిపారు. అయితే గ్రామస్థులు అది ఆలయ స్థలమని తెలుపడంతో దేవదాయ భూముల ఆక్రమణ తప్పని మందలించి పంపారు. గతంలో పలుమార్లు ఇదే స్థలంపై వివాదం నెలకొంది. సంబంధిత అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

సమస్యలను గుర్తించి పరిష్కరిస్తాం

ఎమ్మెల్యే బాలకృష్ణ పీఏ వీరయ్య



సమస్యలను నోట్ చేసుకుంటున్న పీఏ వీరయ్య

చిలమత్తూరు, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ పీఏ వీరయ్య పేర్కొన్నారు. మంగళవారం ఆయన మండల కన్వీనర్ ఎగువింటి శ్రీనివాసులతో కలిసి కోడూరు పంచాయతీలోని కోడూరు, సుబ్బరావుపేట, మధురేపల్లి, చిన్నప్పరెడ్డిపల్లి, కోట్లోపల్లి, ముద్దప్పల్లి, కంబాలపల్లి, కనిశెట్టిపల్లి, వడ్డిపల్లి, నల్లరాళ్లపల్లి గ్రామాల్లో పల్లెబాట కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. అత్యవసరమైన వాటిపై తక్షణం దృష్టి పెడతామని, మిగిలిన సమస్యలకు సంబంధించి అంచెలంచెలుగా పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ప్రధానంగా డ్రైనేజీలు, లింకు రోడ్లు, సిమెంట్ రోడ్లు, తాగునీటిపై సమస్యలు ఆయన దృష్టికి వచ్చాయి. సమస్యలను పరిశీలించి ప్రాధానత్యను బట్టి చర్యలు తీసుకుంటామన్నారు. ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ బేకరీ గంగాధర్, పందిపర్తి గంగాధర్, రాజశేఖర్, కిష్టప్ప, డీలర్ గంగాధర, చంద్ర, కృష్ణమూర్తి, వెంకటేశులు తదితరులు ఆయన వెంట ఉన్నారు.

శిథిలావస్థకు నీటి ట్యాంకు

వృథా అవుతున్న నీరు



ట్యాంకు నుంచి వృథా అవుతున్న నీరు

సోమందేపల్లి, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): మండలంలోని వెలిదడకల పంచాయతీ కేంద్రంలోని వాటర్ ట్యాంక్ శిథిలావస్థకు చేరుకుంది. దీంతో నీరు వృథా అవుతోందని గ్రామస్థులు అంటున్నారు. బోరుబావిలో నీరు పుష్కలంగా ఉన్నా ట్యాంక్ మరమ్మతుకు నోచుకోవడంతో లీకేజీ ఏర్పడిందని, దీంతో నీరు వృథా అవుతోందని వివరించారు. ట్యాంకు మరమ్మతులు చేపట్టి నీటి వృథాను అరికట్టాలని కోరారు. అదేవిధంగా గ్రామానికి ఓవర్‌హెడ్ ట్యాంకును మంజూరు చేయాలన్నారు.